# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



16లో...




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 26, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




2లో...

## ఎన్నికల సంవత్సరం ఇది..
# ఆదమరిచి ఉండొద్దు

కరీంనగర్ పార్లమెంట్ సీటును కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలి

సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నేతన్నల్లో ధైర్యం నింపేందుకు వర్కర్ టూ ఓనర్ పథకం

తిర్పూర్‌లాగే సిరిసిల్లలో టెక్స్‌టైల్స్ ఉత్పత్తులు తయారు చేసేలా వ్యవస్థ

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

సిరిసిల్లలో ఘనంగా బిఆర్ఎస్ ప్లీనరీ వేడుకలు

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఇది ఎన్నకల సంవత్సరమని ఎవరు ఆదమరిచి ఉండొద్దని పచ్చని ఇంట్లో పాము సొచ్చినట్లు మతం, కులం పేరుతో చిచ్చుపెట్టే సన్నాసులున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశం అపెరల్ పార్క్ వద్ద ఘనంగా జరిగింది.




## వరి రైతుల ఆశలు
# నిరాశే

వడగళ్ల వానతో వరి పంట నేల పాలు

ఈ యాసంగి అగ్గి తెగులతో పంట దిగుబడి తక్కువ

నాలుగు రోజుల నుండి వడగళ్లవానతో ఉన్న పంట నేల పాలు

15 రోజుల నుండి ధాన్యం కేంద్రాల వద్దనే రైతులు

వర్షాలతో కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం

అప్పులు తెచ్చి వరి పంటకు పెట్టుబడి

పంటకు పెట్టిన పెట్టుబడి రాని వైనం

తెచ్చిన అప్పుల ఎలా తీర్చాలీ

ప్రభుత్వం అదుకోవాలని రైతుల అవేదన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎండనకా, వాననకా అరుకాలం శ్రమిస్తున్న రైతులకు నాలుగు రోజుల నుండి వడగళ్ల వాన కురుస్తుంది. ఈ వర్షం వల్ల ధాన్యం పొలంలోనే నేల రాలి పోవడం, వర్షాలతో ధాన్యం కేంద్రాలలో తడి ముద్దకావడంతో రైతుల అశలు నిరాశలయ్యాయి. ఈ యాసంగిలో వరి పంటకు అగ్గితెగులు, దోమపోటు, ఉసవిరుగుడు వ్యాధి సోకి, ఐదు సార్లపైనే మందులు పిచికారీ చేశారు. దాంతో పంట దిగుబడి కొంత మేరకు వచ్చిందనుకునే లోపు అకాల వర్షం రైతులను దు:ఖ సాగరంలో ముచింది.

2 లో..





16లో...

## పంట నష్టపోయిన రైతులను
# వెంటనే ఆదుకోవాలి

# మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.ప్రమోద్ కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.ప్రమోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



2వ పేజీలో...

# వరి రైతుల ఆశలు నిరాశే

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు కొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేశారు. జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేశారు. కాగా ఏసంగిలో వరి పంట రైతులు ముందుగా నారు పోసి నాట్లు పెట్టడంతో బ్యాక్టీరియా వల్ల వరికాండానికి అగ్గితెగులు ప్రారంభమయ్యింది. వరి నారు పెట్టిన 15 రోజులకే మొగిపురుగు ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం కొద్ది రోజుల తర్వాత వరికి అగ్గితెగులు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అగ్గితెగులు నివారణకు మందులు పిచికారీ చేసినప్పటికీ అగ్గితెగులు నివారణ కాలేదు. జిల్లాలో 3 లక్షల ఎకరాల వరిపంట సాగుచేయగా 40 శాతం వరకు అగ్గితెగులు సోకడంతో పంట దిగుబడి చాల తగ్గింది. ఈ యాసంగిలో దొడ్డు రకాలే ఘననీయంగా సాగు చేసినప్పటికీ మొగిపురుగు, అగ్గితెగులు, చీడపీడల ప్రభావంతో నాలుగు నుండి ఐదు సార్లు పిచికారీ చేశారు.. ఈ యాసంగి వరి పంట మొదటి నుండి వాతవరణ పరిస్థితుల వలన ఏదో ఒక రోగం రావడంతో రైతులు ఇప్పటికి అనేక సార్లు మందులు పిచికారు చేసారు. మెడ విరుపు రోగం రావడంతో వరి దాన్యం గింజ వచ్చిన దశ కావడంతో దోమ మొత్తం తినేస్తుంది దీంతో దిగుబడి చాల వరకు తగ్గింది. నారు పోసినప్పటి నుండి పోలం కోతకు వచ్చే వరకు అనేకంగా నష్టాల పాలు కాగా 40 శాతం వరకు వరి పంట దిగుబడి విచ్చంది. కాగా ఈ నెల 20 తేది నుండి మంగళవారం వరకు వడగళ్లు, గాలి దుమారం, వర్షం అధికంగా కురువడంతో చెతికచ్చిన వరి పంట కొత ధశలో ఈగాలి దుమారంతో వరి పంట నేల పై పడడంతో దాన్యం పోలంలో రాలి పోతున్నాయి.. దీంతో రైతులకు తీవ్ర వరి పంట నష్టం జరిగింది. సుమారు 20 వేల ఎకరాల పైననే వరి పంట నష్టం రావడంతో రైతులు కంట కన్నిరు పెడుతున్నారు. జగిత్యాల మండలంలోని పలు గ్రాలలో, కోడిమ్యాల, మల్యాల, గొల్లపల్లి, పెగడపల్లి, సారంగాపూర్ వెల్కటూర్ తదితర మండలాల్లో వడగళ్ల వాణతో వరి పంట నెలమట్టం కావడంతో రైతులు లబోదిబో అంటున్నారు. అంతే కాకుండా కొందరు రైతులు వరి పంట కొసి దాన్యం విక్రయానికై దాన్యం కేంద్రాలకు తీసువచ్చారు. ఈ వడగళ్ల వానతో దాన్యం నీటిలో కొట్టుపోగా, తడిసి



ముద్దఅయినాయి. టార్పాలిన్ కవర్‌లు లేక పోవడంతో దాన్యం వర్షానకి తడి ముద్ద అవుతుంది. రైతులు దాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి 15 రోజుల పైనె కావస్తున్న కొనుగోలు కొన్ని ప్రాంతాలలో ప్రారంభించక పోవడంతో కేంద్రాలలోనే రైతులు నిరిక్షిస్తున్నారు. రైతులు వారాల కోద్ది దాన్యం కుప్పల వద్దనే పడిగాపులు కాస్తున్నామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిగా దిగుబడి వచ్చిన దాన్యంతో పంటల పెట్టుబడికి తెచ్చిన అప్పులు తీర్చుదామని అనుకుంటే ఈ వడగండ్లతో తీవ్ర నష్టం జరిగిందని తెచ్చిన అప్పులు ఎలా తీర్చేదని రైతులు అవేదని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందజేయాలని లేని పక్షంలో అప్పుల బాదతో అత్మహత్యలే శరణ్యమని పేర్కొంటున్నారు. వర్షాలు, గాలి దుమారాలు మల్లి వచ్చే అవకాశం ఉన్నాయని వాతవరణ శాఖ హేచ్చరిస్తుందని దాన్యం కేంద్రాలలో టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. అనేక కేంద్రాలలో ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదని దాన్యం సంచులు త్వరగా అందజేసి కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైన సంభందిత అధికారులు స్పందించి కొద్దిగా వచ్చిన వరి పంటలో కొంత వర్షాలకు నేల పాలు కాగా, మిగిలించి దాన్యం కేంద్రాలకు విక్రయాలకు తెచ్చామని 15 రోజుల నుండి కొనుగోలు జరుగడం లేదని వర్షాలకు దాన్యం కొట్టుక పోవడం, తడిసి ముద్దకావడంతో తీవ్రంగా నష్ట పోతున్నామని త్వరగా పోనుగోళ్లు ప్రారంభించి అదుకోవాలని, పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాని రైతులు కోరుతున్నారు.

# మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మొదటి పేజి తురువాయి..

ఐటిఐ గ్రౌండ్స్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ టైమ్ టూ డెలివరీ జీరో మలేరియా ఇన్వెస్ట్, ఇన్నోవేట్, ఇంప్లిమెంట్ నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మలేరియా నివారణకు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇండ్లను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అదేవిధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ మహేందర్, స్థానిక మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రావణ్, డిప్యూటీ డెమోఎస్.వెంకటేశ్వర్లు, మలేరియా హెచ్ఈవో నర్సింహా రెడ్డి, హెచ్ఇఓ రాగినేడు సాంబయ్య, రాఘవాపూర్ పిహెచ్‌సిల సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత రైతులకు సూచించారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజాప్రతినిధులతో కలిసి ఆగ్రి లీగర్ ఎయిడ్ క్లినిక్‌ను ఆమె ప్రారంభించి, ప్రసంగించారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల ద్వారా నష్టపోయిన రైతులు న్యాయం కోసం జిల్లా కేంద్రంలోని న్యాయస్థానానికి వచ్చి ఇబ్బందులు పడవద్దన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు మండల కేంద్రంలో ఆగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండల కేంద్రంలోని వలంటీర్లు అందుబాటులో ఉంటారని, వారు కోర్టుకు, రైతులకు అనుసందానకర్తలుగా వ్యవహరిస్తారని అన్నారు. ఏమైనా సందేహాలుంటే వారి ద్వారా రైతులు నివృత్తి చేసుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, న్యాయవాద సంఘం అధ్యక్షులు కోడి లక్ష్మన్, ప్రభుత్వ న్యాయవాది రవీందర్‌రావు, పెంట శ్రీనివాస్, ఆడేపు వేణు, కుంట శ్రీనివాస్, ప్రసాద్‌గౌడ్, కళ్యాణి, అంజనేయులు, ఎంపీటీసీ చారీ పాల్గొన్నారు.

# భావితరాల సంక్షేమం కోసం 'బిఆర్ఎస్'కు అండగా నిలవాలి

**- సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**



**మెట్‌పల్లిరూరల్ - ప్రభాతవార్త:** భావితరాల సంక్షేమం కోసం 'బిఆర్ఎస్' పార్టీకి అండగా నిలవాలని, సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం దిన దినాభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని విఆర్ఎం గార్డెన్స్‌లో మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి 'ప్లీనరీ' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాల బాగు కోసం బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో, కోరుట్ల నియోజకవర్గంలో మరోసారి అండగా నిలవాలన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయే సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని, స్వయం పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచామని, దేశంలో అత్యధికంగా వరి సాగు తెలంగాణాలోనేనని పేర్కొన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు ప్రతినెల రూ.2వేల చొప్పున ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే మన కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 70వేల ఆసరా పెన్షన్లు వృద్ధులకు, వికలాంగులకు, బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు మంజూరయ్యాయని ప్రతినెల రూ.14కోట్ల 75లక్షలు వారి ఖాతాలలో జమ అవుతున్నాయని తెలిపారు. శ్రీరాం సాగర్ కెనాల్, వరద కాలువ రివర్స్ పంపింగ్ ద్వారా కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలలో సుమారు 75వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. రైతులకు రెండు పంటలకు సాగు కోసం పదివేల చొప్పున మన కోరుట్ల నియోజకవర్గంలోని రైతులకు ఇప్పటి వరకు రూ.409కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌లు రాణవేని సుజాత సత్యనారాయణ, అన్నం లావణ్య అనిల్, మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి, టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కోరుట్ల పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, వైస్‌చైర్మెన్ గడ్డమీది పవన్, బిఆర్ఎస్ మెట్‌పల్లి మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల సంవత్సరం ఇది.... ఆదమరిచి ఉండొద్దు

మొదటి పేజి తురువాయి..

ఈ ప్లీనరీలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎక్కడ లేని విదంగా భారీ మెజారిటితీ గెలిపించారని అదే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదమరిచి ఉండడంతో ఓడిపోయామని తెలిపారు. కులం, మతం పేరుతో మంచి మనిషి వినోద్ కుమార్‌ను ఓడగొట్టి ఒక విచిత్రమైన జీవిని సంజయ్‌ను ఎంపిగా తెచ్చుకున్నామన్నారు. ఈ సారి ఎన్నికల్లో ప్రత్యర్థులందనిరి మట్టి కరిపించి మన నాయకుడు కెసిఆర్‌కు కరీంనగర్ ఎంపి సీటుగా కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. భారీ మెజారిటితో ఎంపి స్థానాన్ని ఇవ్వాల్సిన బాద్యత రాజన్న సిరిసిల్ల జిల్లాపై ఉందన్నారు. ఇటీవలనే నియోజకవర్గంలోని 11 గ్రామాల్లో పర్యటించినపుడు ఆయా గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించడం జరిగిందన్నారు. సిరిసిల్ల నేతన్నల కోసం దేశంలో ఎక్కడ లేని విదంగా అపెరల్ పార్క్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అపెరల్ పార్క్ పక్కనే బైపాస్ రోడ్డు, రెండు పడక గదుల ఇండ్లు, ఆ పక్కనే మెడికల్ కళాశాల, వ్యవసాయ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలలతో విద్యా ముఖచిత్రం మారిపోయిందన్నారు. 9 ఏండ్లలో సిరిసిల్లలో ఏం మారిందంటే ఇవన్నీ ప్రజలకు వివరించాలని చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతిలో జాతీయ స్థాయిలో అనేక అవార్డులను అందుకున్నామని తెలిపారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా ఎందుకు మారిందంటే 2010-14లో జరుగని అభివృద్ధి జరిగినట్లు గోల్‌మాల్ గుజరాత్ మోడల్‌ను దేశం ముందు పెట్టి ఆనాడు మోసం చేసి నరేంద్ర మోడి గద్దెనెక్కారని ఆరోపించారు. దేశంలో మోడి సంగతి చూడాలంటే తెలంగాణలో జరిగిన అభివృద్ధి నమూనా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి, హరితహారం తదితర కార్యక్రమాలు దేశం మొత్తం అమలు చేసి గోల్‌మాల్ గుజరాత్ కాదని తెలంగాణ నమూనా భారతదేశానికి పరిచయం చేయడానికే బిఆర్ఎస్ ఆవిర్భవించిందన్నారు. సిఎం కెసిఆర్ మహారాష్ట్రలో సభలు పెట్టినప్పుడల్లా లక్షల మంది తరలివస్తున్నారని కెటిఆర్ తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నమ్మబలికిన మోడి నిజం చేసుంటే రైతులు ఈ రోజు ఎందుకు చనిపోతారని ప్రశ్నించారు. చిన్న రాష్ట్రమైనా తెలంగాణ అనేక కార్యక్రమాలు చేస్తూ 9 ఏండ్లలో వ్యవసాయం, రైతుల కోసం 4.50 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. 45 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న కేంద్ర ప్రభుత్వం రైతుల ఏం చేసిందని మండిపడ్డారు. వీటన్నింటి నేపథ్యంలో కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి పోవడం చారిత్రక అనివార్యంగా మారిందన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం తరువాత మహారాష్ట్రలో అంటుకున్న అగ్గి ఖచ్చితంగా దేశంమొత్తం అంటుకుంటుందని రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలను ఇది దహించి వేస్తుందన్నారు. మొదటి సారిగా తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో జరుగుతున్న గులాభీ ప్లీనరీల్లో సుమారు 5 లక్షల మంది ప్రతినిదులు పాల్గొంటున్నారని ఆయన వివరించారు. ఎన్నికల సంవత్సరం ఇదని పార్టీకి ప్రజలకు మధ్య వారదులు కార్యకర్తలేనని గ్రామాల్లో, వార్డుల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వాన్ని దేశమే ఆమోదించిందని అధికారం కోసం అంగాలరుస్తున్న గుంటనక్కలు ఈ విషయంలో ఎక్కువగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కాలిగోటికి సరిపోయే నాయకుడు ఎవరు కూడ ప్రతిపక్ష పార్టీల్లో లేరన్నారు. తెలంగాణలో సక్కనోడు ఎవడు లేడని బ్రెయిన్ లేని బంటి ఒకవైపు...రోజుకో పార్టీ మారే సంటి ఒకవైపు అంటూ రోజులో డైలాగ్ మాట్లాడి ఎగిరెగిరి పడుతున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రోజు తెలంగాణలో పేదప్రజలు, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అభివృద్దే మన కులం, సంక్షేమమే మన మతం, జనహితమే మన ఏజెండా తప్ప మరేది లేదని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఇది ఎన్నకల



సంవత్సరమని కులం, మతం పేరుతో మంచి మనిషి వినోద్ కుమార్‌ను ఓడించి ఒక విచిత్రమైన జీవిని ఎంపిగా తెచ్చుకున్నామని పెర్కోన్నారు. ఎవరు ఆదమరిచి ఉండవద్దని మనం అసెంబ్లీలో గెలిచి జాతీయ స్థాయిలోనే యుద్దానికి భయలుదేరుతున్నట్లు వెల్లడించారు. సిరిసిల్లలో నేతన్నలు బలవన్మరణాలు, ఆకలి చావులకు పాల్పడుతుంటే వారిలో ధైర్యం నింపేందుకు 400 కోట్ల రూపాయలతో అపెరల్ పార్క్‌లో వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ఎక్కడ లేని విదంగా నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో జాతీయ స్థాయిలో అవార్డులతో మన సత్తా చాటమని మంత్రి తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి దేశ్‌పతి శ్రీనివాస్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోగ ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండలంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలనిర్వహణపై మండల ప్రజా పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ అద్యక్షతన సమావేశం, ప్రజలు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఆయిల్ ఫామ్ సాగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారుమాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తూకంలో హెచ్చు తగ్గులు లేకుండా చూడాలని వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారం సర్టిపై చేసిన దాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకునేవిధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులకు ఇబ్బందులు లేకుండా స్థలాలలో తాగు నీరు, నీడ కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం ఎండకాలంలో అధిక



ఉష్ణోగ్రతకు వడగాల్పులువీచుచున్నందున ఉపాధి హామీ కూలీలు మద్యాహ్నం లోపు పనులు పూర్తి చేసుకోవాలని వారికి తగు చర్యలు ఏర్పాట్లు చేయాలని సంబంది అధికారులను కోరారు. మండలంలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడానికి తగు సౌకర్యం ఉన్నందున రైతులను ఆయిల్ ఫామ్ తోటలను పెంచేందుకు తగు సౌకర్యాలు కల్పించి నిరుద్యోగులకు జీవోన పాధికల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూప, ఏఎంసి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్లు వెల్మమల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, రైతు సమన్వయ సమితిఅధ్యక్షులు గుడిపాటి వెంకట రమణారావు, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, హార్టికల్చర్ అధికారి రోహిత్, ఐకెపి ఎపిఎం నర్మద, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, మండల బిఆర్ఎస్అధ్యక్షులు వెల్మ రాజిరెడ్డి, మండలంలోని రైస్మిల్లర్ల యజమానులు, ఫ్యాక్స్ ఐకెపి ఇంచార్జీలు, పంచాయితి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల కోసం నిబంధనలు ఉల్లంఘించిన విద్యుత్ శాఖ అధికారులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

అధికార పార్టీ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఓ దళిత బీధ రైతుకు అన్యాయం చేశారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.... కరీంనగర్ కార్పొరేషన్ లోని ఎనిమిదవ డివిజన్ అల్గునూర్ కు చెందిన సిరిసిల్ల డివిజన్ అల్గునూర్ కు చెందిన సిరిసిల్ల అంజయ్య అనే రైతుకున్న కొద్దిపాటి 18 గుంటల భూమిలో నుంచి 33 కెవి విద్యుత్ స్తంభాల లైన్లు వేశారని, తన భూమికి 100 మీటర్ల ముందున్న అధికార పార్టీకి చెందిన నాయకుడి భూమిలో నుంచి వెళ్లాల్సిన 33 కెవి విద్యుత్ లైన్ దిశను మార్చి అతను పొలంలో నుండి వెళ్ళకుండా వెనక నుండి తన పొలం నుండి తీసుకెళ్ళారని దీంతో తనకున్న కొద్దిపాటి భూమికి విలువ లేకుండా పోయిందని, కూలి చేసుకుంటూ బ్రతికే తమకు ఉన్న కొద్ది భూమి సైతం అక్కరకు రాకుండా



పోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు ఏఈ, డిఈ, ఈఈ లకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారు లేరని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా తన భూమిలో నుంచి వేసిన 33 కెవి విద్యుత్ లైన్ను తీసివేసి తనను ఆదుకోవాలని రైతు సిరిసిల్ల అంజయ్య కోరారు.

## పంట నష్టపరిహారం ఎకరానికి 50 వేలు చెల్లించాలని రైతులరాస్తారోకో

- మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ

- రెండు గంటలపాటు రాస్తారోకో

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకారానికి యాబై వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు పట్టణంలోని ఝాన్సీ విద్యాలయం ముందు గల ప్రధాన రహాదారిపై రాస్తారోకో నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలుపుతూ రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తక్షణమే రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించగా, సుమారు కిలోమీటర్ పైగా వాహనాలు నిలిచిపోగా ప్రయాణీకులుతీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి మండల తహసీల్దార్ అంబటి రజిత, సిఐ గోపతి రవీందర్ చేరుకుని రైతులతో మాట్లాడి సంబందిత విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తమని చెప్పగా రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, రైతు సంఘం అద్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

రామడుగు ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల ఇంచార్జీ వ్యవసాయ శాఖ అధికారి సంజీవరెడ్డి ఎఈఒ అజీజ్ పలు గ్రామాల్లో వరి మామిడి కూరగాల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పొన్నం శంకరయ్య వరి పంటను పరిశీలించి పెట్టుబడి ఎంతవరకు ఖర్చు అయిందని ఎంత నష్టం జరిగిందని వివరాలను అడిగితెల్సుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంట నష్టంపై అంచనాలు రూపొందించి జిల్లా అధికారులకు అందజేస్తామని అన్నారు.

## శ్రీ ప్రగతి హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:


మండలంలోనిగోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి హై స్కూల్ లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ ఎల్‌కేజి యూకెజి చదివిన 114 మంది చిన్నారులకు ఒకటవ తరగతికి ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్రావు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రుల కోసం తక్కువ ఫీజులు తీసుకుని కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ ప్రగతి పాఠశాల సేవలు అభినందనియమని ప్రశంసించారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనపై చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో బాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆటపాటలు తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ అన్నదానం రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, డైరెక్టర్లు శ్రీనివాస్, భూమయ్య, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నమెట్‌పల్లి, జోగిన్‌పల్లి, పైడిమడుగు, మోహన్‌రావుపేట గ్రామాల్లో ఐకెపి,పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాలను జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, బీఅరెస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం గింజని కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను సద్వియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నూతిపెల్లి గంగరాజు, దుంపల నర్సరాజనర్సయ్య, దమ్మా భీమారెడ్డి, సరికెల్లా మల్లారెడ్డి, వనతడుపుల అంజయ్య, ఎంపీటీసీలు గడికొప్పులు మాధురిగోపాల్, కారుకూరి నర్సయ్య, పీఏసీఎస్ చైర్మెన్లు బండి భూమయ్య, గడ్డం అదిరెడ్డి, జగన్‌మోహన్‌రావు, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ బొల్లిశెట్టి రాజేంధర్, ఉపసర్పంచులు రాజేష్. తిరుపతి, శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టరులు ధనుంజయ్, మానసరెడ్డి, రాజేశం, సాయికృష్ణ, వార్డుసభ్యులు ,గ్రామశాఖ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## దళిత రత్న అవార్డుల ప్రధానం

శంకరపట్నం, ప్రభాత వార్త:




దళిత హక్కుల సాధన కోసం పోరాడిన దళిత నాయకులను గుర్తించి ప్రభుత్వాన్నించే దళిత రత్న అవార్డును సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథ సారధి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శంకరపట్నం మండల దళిత హక్కుల కోసం పోరాడిన వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... శంకరపట్నం మండలంలోని కాచాపూర్ సర్పంచ్ కొండ్ర రాజయ్య, కల్వల సర్పంచ్ దాసరపు భద్రయ్య, దళిత సంఘం నాయకులు కనకం శంకర్ సేవలను గుర్తించి ప్రభుత్వం దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసిందని, దళితుల హక్కుల కోసం పోరాటాలు చేసిన ప్రజా ప్రతినిధులకు దళిత సంఘం నాయకులకు ఎమ్మెల్యే అభినందనలు వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో దళిత రత్న అవార్డులను అందజేసి సన్మానం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోయిని కొమురయ్య, శంకరపట్నం మండల పరిషత్ వైస్ ఎంపిపి పులికోట రమేష్, దళిత సంఘం నాయకులు కేదాసి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు

-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వరిధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధికారులకు సూచించారు. మండలంలోని సత్తెక్కపల్లి, మేడిపల్లి గ్రామాల్లో సెర్ప్, పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందని, సిఎం కెసిఆర్ రైతుల మేలు కోరి వారికి పథకాలకు అమలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులకు సహాయ సహకారాలు అందించాలని అలాగే రైతులు కూడ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు పీసు తిరుపతిరెడ్డి, ఆరెళ్ళ రాజగౌడ్, ఎంపిటిసి నోముల గంగాధర్, ఎపిఎం విమోచన, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని ఆర్డీఓ కార్యాలయంలో కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు, ఈదురుగాలులతో నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మెట్‌పల్లి ఆర్డీఓ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఆకాల వర్షాలకు, ఈదురు గాలులతో వరి, సజ్జ, నువ్వు, మామిడి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతులు తీవ్రంగా నష్టపోయారాని తెలిపారు. ప్రభుత్వం స్పందించిన నష్టపోయిన పంటలను సంబంధితాధికారులతో పరిశీలించి నష్టపోయిన రైతులందరిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్, నర్సా రెడ్డి, సత్యం, తదితరులున్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని

## మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఇతర గ్రామాలతో పాటు గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాలలో వరి పొలాలు ధ్వంసం కాగా అలాగే ఇళ్ళ పై కప్పులు ధ్వంసం కాగా వాటిని సందర్శించి సంబంధిత అధికారులతో ఫోన్ కాల్‌లో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి, గుండ్లపల్లి, కేశవపూర్ అలాగే హరిపురం, గోపరపల్లి వాటితో పాటు ఇతర గ్రామాలలో పంట నష్టం కావడం జరిగిందని అలాగే సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాలలో కూడా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. వరి పొలాలతో పాటు మామిడి తోటలు, కూరగాయాల పంట, మిర్చి తోటలు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందని కొన్ని గ్రామాలలో ఇళ్ళ పైకప్పులు కూడా పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. గత 9 సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతుల దగ్గరికి వెళ్ళి నష్టపోయిన పంటలకు నయ పైసా నష్ట పరిహారం చెల్లించే దాఖలాలు లేవని, గత నెల రోజుల క్రితం అలాగే ఇప్పుడు కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని ఆ నష్టాన్ని పూర్చుకోలేని స్థితిలో రైతులు ఉన్నారు. ఓదెల మండలంలోని గ్రామాలలో పొలాలు పూర్తిగా కిందకు పడిపోయి వడ్లు నేలమట్టం కావడం జరిగిందని గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంటలు నష్టపోతే రెండు సార్లు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. అలాగే పండ్ల తోట ఇతర రకాల తోటలకు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది.



విచిత్రం ఏంటి అంటే ఈరోజు నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నావు, నీ ప్రభుత్వం ఉంది కదా నష్టపోయిన రైతులకు స్థానిక ఎమ్మెల్యేగా నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నీపై ఉంది. అలాగే ఫసల్ భీమా పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది. అలాగే రైతులకు సరైనా క్రాప్ లోన్స్ అందడం లేదు. చాలా గ్రామాలలో పంటలు నష్టపరిహారం జరిగింది. ఫసల్ భీమా పథకం ఉంటే ఈరోజు రైతులకు నష్టపరిహారం వచ్చేంది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప రైతులకు చేసింది ఏం లేదు, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శంకర్, చొప్పరి రాజయ్య, బైరి రవి రెడ్డి, రజనీకాంత్, పిట్టల సమ్మయ్య, యాదగిరి నరేష్, నోముల సాగర్ రెడ్డి, ఎండి. రఫీక్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రమేష్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు సోరుపాక రమేష్‌ను ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా ఉత్తర్వులు జారీ చేసి, నియామకపత్రాన్ని సోమవారం అంద జేశారు. నూతనంగా ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై, నీతి నిజాయితీ, నిబద్ధతత, క్రమశిక్షణతో బీజేపీ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. బీజేపీ కార్యకర్తలతో, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తానన్నారు. తన నియామానికి సహకరించిన రాష్ట్ర, జిలా , పట్టణ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## సేవాదళ్ ఉపాధ్యక్షుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కథలాపూర్ పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న షేక్ హబీబ్ పట్టణంలోని న్యూలైఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను పరీక్షించిన వైద్యులు ఏ-పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు. విషయం తెలిసిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు సేవాదళ్ ఉపాధ్యక్షుడు వెగ్యారపు అభిషేక్‌కు తెలుపగా, రక్తదానం చేసి ఆదుకున్నాడు. అభిషేక్ ఇప్పటివరకు 12సార్లు రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన అభిషేక్‌ను రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు, సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజులు అభినందించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కథలాపూర్, ప్రభాతవార్త



కథలాపూర్ మండల కేంద్రంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ జడ్పీచైర్మెన్ తుల ఉమ అన్నారు. మండల కేంద్రంతో పాటూ మండలంలోని దూలూర్, తక్కళ్లపల్లి, బొమ్మెన గ్రామాల్లో నష్టపోయిన వరి, మామిడి పంటలను పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతులను పరామర్శించి, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆమె బీజేపీ నాయకులు, రైతులున్నారు.

## లియో అవేర్‌నెస్ 2కే వాక్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో ఏప్రిల్ లియో అవేర్‌నెస్ మంత్‌లో భాగంగా లియో అవేర్‌నెస్ 2కే వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ నుండి నందీచౌరస్తా వరకు వాక్ నిర్వహించారు. యువత సేవా కార్యక్రమాకు ఆకర్షితులుకావాలని, సామాజిక, ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రవిరాజ్, నాయకులు అమేర్, పవన్‌రాజ్, మణదీప్, రాకేష్, కార్తీక్, శివకృష్ణ, క్రాంతి, మల్లిఖార్జున్ అఫ్జల్, అష్వన్, రాజకుమారీ, ప్రియాంక, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సభ్యులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటల పరిశీలన

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆదేశాల మేరకు జడ్పీటీసీ నాగం భూమయ్య సోమవారం పరిశీలించారు. ఆదివారం రాత్రి మండలంలోని సిరికొండ, దూలూర్ గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటను పరిశీలించి, నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయాధికారి సురేష్, మండల వ్యవసాయాధికారి యోగితతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ గండ్ల వీణాస్వామి, ఎంపీటీసీ హైమవతి, నాయకులు నాగేశ్వర్‌రావు, నాంపల్లి లింబాద్రి, చుక్క దేవరాజం, నరేష్, ముకుందం, నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన బొద్దుల లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన గాలివాన వలన నిరుపేద అయిన అనగోని రాజయ్య ఇల్లు ధ్వంసం అయి ఇంటిలో ఉండలేని పరిస్థితిలో ఉండని, స్థానిక సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్ కు తెలుపగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. రాజయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఇట్టి సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా నాయకులు అమరగాని శ్రీనివాస్, చిప్ప శ్రీకాంత్, బొద్దుల సాయినాథ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వేల్పుల చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదగిరి, సమ్మయ్య, బాబురావు, పిట్టల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయికి బానిసలు కావద్దు : ఎస్సై సతీష్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లోని యువత గంజాయికి బానిసలు కావద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరుట్ల ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. పట్టణంతో పాటూ మండలంలో గంజాయి వినియోగం, విక్రయాలు, రవాణాపై సౌండ్ సిస్టం, ఫ్లెక్సీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని స్థానిక పోలీసు స్టేషన్ నుండి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, ఇట్టి నేరాలకు పాల్పడితే సంవత్సరం నుండి 20సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షతో పాటూ రూ. లక్ష నుండి 2లక్షల వరకు జరిమానాలు విధించబడుతాయన్నారు. గంజాయి సరఫరా, వినియోగంపై సమాచారం అందితే 100డయల్‌కు ఫోన్ చేసి తెలుపాలని, వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి నిర్మూలనకు చట్టపరంగా విధులు నిర్వహించే పోలీసులకు సహకరించి, నేటియువతరాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ అన్యువల్ డే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని గుమ్లాపూర్,యూసుఫ్‌నగర్ గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలల్లో ప్రీస్కూల్ అన్యువల్ డే నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడి స్కూల్ ప్రైవేటు స్కూల్ ధీటుగా బోధించడం జరుగుతుందనన్నారు.పిల్లలకు పోషకాలతో కూడిన భోజనం పెట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు యాదగిరి అమ్మాయి గుగ్గిళ్ళ తుక్కారాం గౌడ్,ఎంపీటీసీ ప్రియాంకసురేష్,అంగన్‌వాడి టీచర్లు జల,మంజుల,గీత,సుజాత,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిల్లులు రాక అప్పుల పాలవుతున్నాం

## - మండల సభలో సర్పంచుల ఆవేదన

చందుర్తి, ప్రభాతవార్త :

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్నామని మండల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు చిలుక అంజిబాబు, మ్యాకల పర్శరాములు, గట్టు లక్ష్మీనారాయణ, నేతికుంట జలపతి, కమలాకర్‌రావు తదితరులు మండల సభలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు, గ్రామంలో హరితహారం మొక్కల సంరక్షణకు ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టడానికి డీజిల్ కోసం వేలాది అప్పులు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క సర్పంచ్ 20 లక్షల వరకు బిల్లులు రావాలని, పక్క నియోజకవర్గం సిరిసిల్లలో ప్రతి ఒక్కరికి బిల్లులు వచ్చాయని సర్పంచులు ఆవేదన తెలిపారు. ఎంపిపి లావణ్య మాట్లాడుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని సర్పంచులు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల బోధన చేపట్టాలని మర్రిగడ్డ ఎంపిటిసి దార ం కావ్యశ్రీ అన్నారు. మల్యాల గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సర్పంచి లక్ష్మీనారాయణ ఏఈ స్రవంతిని నిలదీశారు. కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో బతికుండగానే ఓ వృద్ధురాలు పెన్షన్‌ను తొలగించారని అన్నారు. దీంతో ఆ కుటుంబానికి పూటగడవడం కష్టంగా మారిందన్నారు. గ్రామపంచాయతీ వారు ఇంటి అనుమతులు ఇష్టానుసారంగా ఇస్తున్నా



రన్నారు. ఈ సమస్యపై దృష్టిసారిస్తామని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎంపివో ప్రదీప్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ జలపతి కోరారు. క్రీడా మైదానం బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం 35 వేలు కేటాయిస్తుందని 50 వేల వరకు ఖర్చు అవుతుందని సర్పంచి జలపతి వాపోయారు. మిషన్ వాత్సల్య పథకం విధి విధానాలు తెలపాలని కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ అన్నారు. ప్రస్తుతం ఈ పథకం ప్రాజెక్టు పరిధిలో రాలేదని సూపర్‌వైజర్ శంకరమ్మ సమాధానం ఇచ్చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు రెగ్యూలర్ చేయాలని కోరుతూ ఎంపీపీ లావణ్య ఎంపిడివో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. పలు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, ఉపతహసీల్దార్ లీలారాణి, ఐకెపి ఎపిఎం రజిత, సెస్ ఏఈ స్రవంతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పశువైద్యాధికారి నితిన్‌కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ వివాదం...

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలో ఇద్దరు నేతల మధ్య ఫ్లెక్సీ వివాదం రాజుకుంటోంది. చల్మెడ లక్ష్మీనరసింహారావు పుట్టినరోజు సందర్భంగా వేములవాడలో టిఆర్ఎస్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. ఆ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రమేష్‌బాబు ఫోటో ఉండడంతో అనుమతి లేకుండా ఫోటో పెట్టారని ఎమ్మెల్యే వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన కౌన్సిలర్‌ను తొలగించాలని ఆదివారం ఉదయం పోలీసులు ఆదేశించారు. అయినా ఫ్లెక్సీలు తీయకపోవడంపై పోలీసులు ఆదివారం అర్ధరాత్రి కౌన్సిలర్ ఇంటికి వెళ్లి స్టేషన్‌కు సీఐ రమ్మంటున్నారని తెలపడంతో కౌన్సిలర్ సీఐతో ఫోన్లో మాట్లాడి ఉదయం వస్తానని తెలపడంతో పోలీసులు వెనుతిరిగారు. అర్ధరాత్రి పోలీసులు వచ్చిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.

**ఎమ్మెల్యే వర్సెస్ చల్మెడ...**

టిఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు నివురుగాపిన నిప్పులా తయారయ్యాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ తనకేనంటూ చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం చేసుకుంటున్నారు. ఇటీవల మహాశివరాత్రి జాతర సమయంలో చల్మెడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు ఇటీవల రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌తో మీడియా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే టికెట్ రమేష్‌కే అని చెప్పించుకున్నారు. మళ్లీ చల్మెడ లక్ష్మీనరసింహ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఫ్లెక్సీలు వెలిశాయి. ఎమ్మెల్యే ఫోటో అందులో పెట్టడంతో ఫోటో అనుమతి లేకుండా పెట్టారని పోలీసులకు సమాచారం అందించారు. ఫ్లెక్సీలు పెట్టిన కౌన్సిలర్‌కు పోలీసులు ఫోటో తొలగించాలని చెబుతూనే ఎమ్మెల్యేపై అనవసరంగా ఎక్కడ మాట్లాడొద్దని గట్టిగానే వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. మొన్నటి వరకు ఎమ్మెల్యేతోనే ఉన్న కౌన్సిలర్ విజయ్ పార్టీలో తగిన గౌరవం దక్కకపోవడంతో కొద్దిరోజులుగా ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తూ అదే పార్టీలోని కొందరు నేతలతో టచ్‌లో ఉంటూ పార్టీని వీడకుండా అసమ్మతి గలాన్ని గట్టిగానే వినిపిస్తున్నారు. తాజాగా చల్మెడ లక్ష్మీనరసింహారావు తెరపైకి రావడంతో ఆయన వర్గంలో చేరి పార్టీ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ మింగుడు పడక ఎమ్మెల్యే పోలీసులతో బెదిరింపులకు దిగుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఎవరికి వస్తుందో తెలియదు కానీ రాజకీయ వేడి అయితే ఇద్దరు నేతల మధ్య తీవ్రమవుతోంది.




# సిపిఆర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :

గుండె కొట్టుకోవడం ఆగినప్పుడు లేదా, ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ప్రాణ రక్షణ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన సిపిఆర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆకస్మిక గుండెపోటు నుండి ప్రజలను రక్షించేందుకు సిపిఆర్‌పై ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆకస్మిక గుండెపోటు సంభవించిన సందర్భంలో సిపిఆర్ విధానం ద్వారా గుండకె రక్తప్రసరణ అందడం, నోటి ద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల గుండె పనిచేయడం ప్రారంభించి ప్రమాదానికి గురైన వారిని రక్షించవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రోజువారి జీవితంలో తప్పనిసరిగా శారీరక వ్యాయామం అవసరమని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో సిపిఆర్ ప్రక్రియపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, ఎంపిడివో లచ్చాలు, డాక్టర్ వేణుమాధవ్, స్థానిక సర్పంచ్ అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, రామన్నపల్లె సర్పంచ్ రంగయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అండగా వ్యవసాయ సహకార సంఘాలు

## - ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట వేణుగోపాల్‌పూర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచులతో కలిసి ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అండగా వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని, అధైర్య పడవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి రైతులు మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నీరటి లక్ష్మి, కాయితి బాలయ్య, ఉపసర్పంచ్‌లు కిష్టారెడ్డి, సామేందర్, నాయకులు నీరటి బాబు, పొన్నం శంకర్, గ్రామ పెద్ద మనిషి బల్లెపు దేవయ్య, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం పంచాయతీరాజ్ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్ పాల్గొని కేక్ కోసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు స్పూర్తితో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, ఎంపివో ప్రదీప్, సర్పంచులు చిలుక అంజిబాబు, మ్యాకల పర్శరాములు, కమలాకర్‌రావు, నేతికుంట జలపతి, ఎంపిటిసిలు దారం కావ్యశ్రీ, మాదాసు కవిత, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం రజిత, సెస్ ఏఈ స్రవంతి, పంచాయతీరాజ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సింగిల్విండో చైర్మన్ తిప్పని

చందుర్తి, ప్రభాతవార్త :



రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి సింగిల్విండో పరిధిలో రామన్నపేట గ్రామంలో యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సర్పంచి దుమ్ము అంజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతిగా పనిచేస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతానికి జలకళ సంతరించుకొని పెద్ద ఎత్తున దిగుబడి వస్తుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమ్ము అంజయ్య, సింగిల్విండో డైరెక్టర్ గుడిసె రమేష్, మొగిలి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, సింగిల్విండో సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త :

ప్రమాదంలో గాయపడిన ఓ నిండు గర్భిణీ, క్షతగాత్రులని తన స్వంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్. వేములవాడ రూరల్ మండలం మల్లారం వద్ద దోబీఘాట్ మూలమలుపు వద్ద అదుపుతప్పి కారు బోల్తాపడింది. కారులో ఉన్న గర్భిణీని అటుగా వెళ్తున్న ఆది శ్రీనివాస్ గమనించి తన స్వంత కారులో ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆది శ్రీనివాస్‌పై పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.



# బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలి

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోనిత తాడూరు చౌరస్తాలో బిఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండి జగన్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలోని పెద్దూరులో నిర్వహిస్తున్న పార్టీ ప్లీనరీ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానసలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లి వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టేలా అనిన నియోజకవర్గాల్లో జెండా ఎగిరేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతజయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఉపసర్పంచ్ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెటుపల్లి వార్త

## సంబురంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 20వ వార్డులో సంబురంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.వార్డులో నాయకులతో కలిసి వార్డు అధ్యక్షుడు ఆకుబత్తిని (గౌరి) శ్రీనివాస్ బిఆర్ఎస్ జెండా ఎగురవేసి జై తెలంగాణ జై కెసిఆర్ అంటూ జై సంజయ్ అన్న అంటూ నినాదాలు చేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి,మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని వార్డులో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురిక్యాల సర్వేశ్వర్,చెట్‌పల్లి సుధాకర్,మానపురి శ్రీనివాస్, వేణుగోపాల్, సాయి ప్రణీత్,రాజేశం,జగన్,సాకేత్,గంగాధర్ గౌడ్,జయంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గం లక్ష్మి-తిరుపతి,గ్రామ అధ్యక్షుడు అన్నమనేని శ్రీపతిరావు ఆదేశాల మేరకు అంబారిపేట గ్రామ శాఖ ఉపాధ్యాక్షులు చెరుకు కేశవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుండాటి రాజేశ్వర్‌రెడ్డి, తనువుల సత్యనారాయణ,ఆరేల్లి మహేష్,అల్లంల శేఖర్ యాదవ్, ఎలుక అంజయ్య,కట్ట శ్రీకాంత్‌చారి,ఆర్ఎల్ బాబారాజు, ఎలుక శంకరయ్య, అల్లంల రాయమల్లు,ఎలుక నర్సయ్య,జువ్వ లక్ష్మణ్, ఎలుక రామయ్య,తాటికొండ వెంకటరావు,అల్లంల రాజేష్‌యాదవ్,నిమ్మ పోచయ్య, చెలిమాల రాజయ్య,పాంచాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మంగళవారం బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్ జెండాను ఆవిష్కరించి అనంతరం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీకి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులుతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామాల వారీగా నాయకులు ప్లీనరీకి తరలివెళ్లారు.

## లింగన్నపేటలో మలేరియా దినోత్సవ ర్యాలీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*




ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో మంగళవారం మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌వో రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధి వీధినా మలేరియా నివారణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రోజారమణి, కవిత, ప్రమీల, రాజేశ్వరిలతో పాటు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో మృతిచెందిన మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*



దుబాయ్ దేశంలో కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన కీసరి వెంకటేష్(48) గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతిచెందారు. దుబాయిలో వెంకటేష్ మృతదేహం వద్ద ఎన్నారైలు మృతుని బంధువులు తమ సభ్యులు మోతె బాబు, నారాయణ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోతె బాబు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం వెంకటేష్ దుబాయ్ వెళ్ళాడని అక్కడే గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య ఆధ్వర్యంలో ప్లీనరీ సభకు తరలిన బిఆర్ఎస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని రగుడు-వెంకటాపూర్ బైపాస్‌లో జరుగుతున్న పార్టీ ప్లీనరీ సభకు రామన్నపల్లె, అంకుసాపూర్ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య ఆధ్వర్యంలో గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, బైక్ ర్యాలీ తీస్తూ తరలివెళ్లారు. ఈ సందర్భంగా కోడి అంతయ్య మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారం చేపట్టే దిశగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ దేశానికి దిక్సూచి

**-మానకొండూరు గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం**

**-మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చిన అనేక పథకాలు దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మానకొండూరు నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ కార్యక్రమం మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే రసమయి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా చెరువు కట్ట వద్ద



టీఆర్ఎస్ పార్టీ జెండాను, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎగరవేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైరస్తా నుండి మహిలల కోలాటాలతో డప్పు చప్పుల్లతో భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ముందుగా తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ప్లీనరీ సమావేశంలో 16అంశాలపై ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 8ఏళ్ల పాలనలో రాష్ట్రంలోని పత్రి పల్లె అభవృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆదరణతో ఎంతో అభివృద్ధి చెశామన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు, ప్రజల ఆదరణతో మానకొండూరు గడ్డపై వరసగా మూడోసారి గులాబీ జెండాను ఎగర వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల బలం బలగాన్ని చూసి ప్రతిపక్షాలు భయపడు తున్నాయని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన కార్యకర్తలకు, ప్రజాప్రతినిదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సర్పంచ్ పృధ్వీరాజ్, ఎంపీపీలు ముద్దసాని సులోచన శ్రీనివాస్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, సిద్ధం వేణు, పిట్టల కవిత మధు, సులోచన, శ్యాంసోన్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్, ఎంపీటీసీలు, క్యాకర్తలు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆకాల వర్షంతో రాలిన ధాన్యం.. ఆగిన రైతు గుండె

- -రైతు కుటుంబంలో విషాదం నింపిన
- -పంట దిగుబడులు రావని దిగాలు పడ్డ రైతు
- -కోనరావుపేటలో గుండెపోటుతో రైతు మృతి
- -రైతు కుటుంబాన్ని అదుకోవాలన్నా బంధువులు

కోనరావుపేట,ప్రభాతవార్త



రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంట కాస్త కొద్ది రోజుల్లో చేతికందుతుందనే గంపెడు ఆశతో ఉన్న రైతుకు ఆకాల వర్షంతో పంట పూర్తిగా నేలరాలింది. నేలరాలిన ధాన్యం గింజలనూ చూసి రైతు పెట్టిన పెట్టుబడులు మీద పడుతాయనే బెంగపెట్టుకోని ఇంటికి వచ్చి కుప్పకూలి మృతి చెందిన ఘటన కోనరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పంబల స్వామి (53) గుండెపోటుతో మృతి చెందాడు. స్వామి తనకున్న రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశాడు. గత మూడు నెలల క్రితం





కూతురు వివాహం కట్నకానుకలు ఇచ్చి ఘనంగా చేశాడు. వివాహం కోసం తెలిసిన దగ్గర రూ.4 లక్షల వరకు అప్పులు చేశాడు. పంట మీద వచ్చిన లాభాలతో కూతురు వివాహం కోసం చేసిన అప్పులు తీర్చతాననే భరోసాతో ఉన్నాడు. ఒక్కసారిగా ఆకాల వర్షం కాస్త స్వామి ఆశల మీద నీళ్ల చల్లాయి. చేసిన అప్పులు ఎలా తీర్చాలనే మనోవేధనతోనే ఇంటికి వచ్చి కుప్పకూలాడని, కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఇంటి పెద్ద దిక్కు కొల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. స్వామికి భార్య రాజేశ్వరి, కూతుళ్ల అంజలి,అక్షయలు ఉన్నారు. మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని బంధువులు,స్థానికులు కోరుతున్నారు.

# నాంసానిపల్లిలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన గ్రామస్థులు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కునారపు రేణుకాదేవి పాల్గొని పూలే సావిత్రిభాయి తెలుగు తల్లి చిత్రపటాలకు జ్యోతిని వెలిగించి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు గ్రామస్థులను అలరించాయి. అనంతరం పాఠశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ ప్రధానోపాధ్యాయులు అమృత కిషోర్ పాఠశాల యొక్క అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలతో పాటు క్విజ్, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం స్పీడ్ టెస్ట్, స్పెల్‌బి, గుడ్ హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ వంటి వినూత్న కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డులు బహుకరించారు. అలాగే పాఠశాలకు సేవలందించిన గ్రామస్థులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు దీటుగా చదువుతున్నారని అలాగే ప్రైవేటు పాఠశాలలో ఉన్న మౌళిక వసతుల కన్నా సిఎం కేసిఆర్ విద్యార్థుల మౌళిక వసతుల కోసం మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాల కాంపౌండ్ వాల్ గదులు, టాయిలెట్లు మొదలగు వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి చదువును ఏర్పాటు చేశారన్నారు. మళ్ళీ పాఠశాలలు ప్రారంభానికి విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేస్తానని వారన్నారు. ముఖ్యంగా ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృత కిషోర్ కు అలాగే పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుగంటి రమ రాజు, ఉప సర్పంచ్ వీరవేణి రమేష్, విద్యాకమిటి చైర్మన్ కందుల రాజు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ అనూష, వార్డు సభ్యులు, సిఆర్‌పి ఓంకార్, ఓదెల ఎస్ఎంఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యాయులు అయిలయ్య, రాము, మాధవి, స్వరూప, వివేక్, సురేష్, విజయ, కరాటే మాస్టర్ కొండిల్ల సదానందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇతర గ్రామాలతో పాటు గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాలలో వరి పొలాలు ధ్వంసం కాగా అలాగే ఇళ్ళ పై కప్పులు ధ్వంసం కాగా వాటిని సందర్శించి సంబంధిత అధికారులతో ఫోన్ కాల్‌లో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి, గుండ్లపల్లి, కేశవపూర్ అలాగే హరిపురం, గోపరపల్లి వాటితో పాటు ఇతర గ్రామాలలో పంట నష్టం కావడం జరిగిందని అలాగే సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాలలో కూడా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. వరి పొలాలతో పాటు మామిడి తోటలు, కూరగాయాల పంట, మిర్చి తోటలు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందని కొన్ని గ్రామాలలో ఇళ్ళ పైకప్పులు కూడా పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. గత 9 సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతుల దగ్గరికి వెళ్ళి నష్టపోయిన పంటలకు నయ పైసా నష్ట పరిహారం చెల్లించే దాఖలాలు లేవని, గత నెల రోజుల క్రితం అలాగే ఇప్పుడు కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని ఆ నష్టాన్ని పూర్చుకోలేని స్థితిలో రైతులు ఉన్నారు. ఓదెల మండలంలోని గ్రామాలలో పొలాలు పూర్తిగా కిందకు పడిపోయి వడ్లు నెలమట్టం కావడం జరిగిందని గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంటలు నష్టపోతే రెండు సార్లు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. అలాగే పండ్ల తోట ఇతర రకాల తోటలకు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. విచిత్రం ఏంటి అంటే ఈరోజు నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నావు, నీ ప్రభుత్వం ఉంది కదా నష్టపోయిన రైతులకు స్థానిక ఎమ్మెల్యేగా నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నీపై ఉంది. అలాగే ఫసల్ భీమా పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది. అలాగే రైతులకు సరైనా క్రాప్ లోన్స్ అందడం లేదు. చాలా గ్రామాలలో పంటలు నష్టపరిహారం జరిగింది. ఫసల్ భీమా పథకం ఉంటే ఈరోజు రైతులకు నష్టపరిహారం వచ్చేంది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప రైతులకు చేసింది ఏం లేదు, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరపున వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శంకర్, చొప్పరి రాజయ్య, బైరి రవి రెడ్డి, రజనీకాంత్, పిట్టల సమ్మయ్య, యాదగిరి నరేష్, నోముల సాగర్ రెడ్డి, ఎండి. రఫీక్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- ఎంఎంసి చైర్మన్ దాసరి రాజలింగు**

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండలంలోని ముల్కలపల్లి, కమాన్‌పూర్ గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి ధాన్యం అమ్ముకోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్ధతు ధర పొంది కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శైలజ శాంతి, సర్పంచ్ శంకర్ గౌడ్, నీలం సరిత ఎఓ ప్రమోద్ కుమార్, సెర్ప్ సిఎలు రాజేశ్వరీ, శ్రీనివాస్ తదితరులున్నారు.

# రైతులు పండించిన చివరి ధాన్యం గింజనూ కొంటాం

**-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం కొలనూర్,కనగర్తి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,మాట్లాడారు.రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ్డకా రైతులకు పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం ద్వారా రైతుల ఖాతాలో నగదు జమ చేస్తుందన్నారు. గత ప్రభుత్వాల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందని, ప్రత్యేక తెలంగాణలో రైతే రాజుగా చూడాలని కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు బీమా లాంటి మరెన్నో అద్భుత పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.ధాన్యం విక్రయ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర పొందలన్నారు. మొదటి రకానికి రూ.2060లు, రెండో రకం రూ.2040లు మద్దతు ధర తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భారతి,యమున,ప్యాక్స్ చైర్మన్‌లు బండనర్సయ్య,సంకినేని రామ్మోహన్‌రావు,వైస్ చైర్మన్‌లు భూంరెడ్డి,కాశవేణి మహేష్,డైరెక్టర్‌లు, వార్డు మెంబర్‌లు, రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెగడపల్లి ,ప్రభాతవార్త :

మండలంలోని నందగిరి, ఐత్‌పల్లి , మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం నందగిరి అధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి పారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.

# రామగుండంలో ఘనంగా ప్రతినిధుల సభ

- ఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలోనే దేశానికి ఆదర్శంగా తెలంగాణ
- మరోసారి గెలుపుతో మరింత అభివృద్ధి సాధిద్ధాం - గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం
- బిఆర్ఎస్‌ను విమర్శించడమే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఫ్యాషన్‌గా తయారైంది
- సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్
- దశా దిశా నిర్దేశం చేసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ఘనంగా జరిగింది. గోదావరిఖని పట్టణంలోని సింగరేణి జిఎం కాలనీలోని గ్రౌండ్‌లో జరిగిన ప్రతినిధుల సభలో దాదాపు మూడు వేల మంది ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ఈ సభలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 50 డివిజన్ల నుంచి యాభై మంది ప్రతినిధులు, నాలుగు మండలాల నుంచి ఇరవై గ్రామాలకు చెందిన సర్పనంచ్‌లు, జడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ ప్రతినిధులు, ఎంపిపిలు ఇలా వందలాది మంది ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, దాదాపు మూడు వేల మంది ముఖ్య కార్యకర్తలు ఈ ప్రతినిధుల సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలో గడిచిన తొమ్మిది సంవత్సర కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక ప్రజా సంక్షేమ కార్యకలాపాలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని, ఇపన్పుడు దేశంలో ఏ రాష్ట్రానికి పోయిన తెలంగాణ రాష్ట్రం అని మనం చెప్పుకోవడం గర్వంగా ఉందని కోరుకంటి చందర్ అన్నారు. దేశంలో ఈ రోజు ఎక్కడికి పోయిన తెలంగాణ రాష్ట్రం మాది అని చెప్పుకోవడం ఒక పరిపక్వత కలిగిన నాయకుని రాష్ట్రంలో ఉన్నామన్న సంతృప్తి ఉందని ఆయన అన్నారు. ఇంత సమర్థవంతంగా పరిపాలన చేస్తున్న నాయకులు కెసిఆర్ అని, కెసిఆర్ ప్రభుత్వం పని చేసే అవకాశం ఇచ్చిన రామగుండం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో రామగుండం ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలన్ని పరిష్కరించానని ఆయన తెలిపారు. ప్రజలకు దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి ఎన్నికల హామీలుగానే వస్తున్న బలమైన సమస్యలు, ఎంత కష్టతరం అయిన కెసిఆర్ పాలనలో మెడికల్ కాలేజీ లాంటి కఠినతరం అయిన కానీ సుసాధ్యం చేసుకోగలిగామని త ఎలిపారు. అలాగే సబ్ రిజిస్ట్రేషన్ కరాళ్యాలయం, ఇఎస్ఐ ఆసుపత్రి, ప్రభుత్వ పరంగా నర్సింగ్ కళాశాల ఇంకా ఎన్నో మనం సాధించిన అంశాలను ఆయన తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు అతి సమీపంలోనే ఉన్నాయని, ఈ ఎన్నికలలో మరోసారి నాకు మీకు సేవలు చేసే అవకాశం కల్పిస్తే మీ కలలన్ని సాఫల్యం చేస్తామని ఎమ్మెల్యే మరోసారి అవకాశం ఇవ్వాలని అర్జించారు.

**బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు బిఆర్ఎస్‌ను విమర్శించడమే ఫ్యాషన్ అయ్యింది...**

**- ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్**

సభలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ లాంటి జాతీయ పార్టీల నాయకులు టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం ఒక ఫ్యాషన్‌గా మారిందని జాతీయ పార్టీలను ఎద్దేవ చేశారు. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కనీసం మనం అనుభవిస్తున్న వృద్ధుల పెన్షన్, ఉచిత కరెంట్, రైతు బంధు, కల్యాణలక్ష్మి, రైతు బీమా ఇంకా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో కొనసాగుతుంటే ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా వారు అమలు పరచడం చేతగాని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు బిఆర్ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని వారు జాతీయ పార్టీల నాయకుల విధానాలను తీవ్రంగా ఖండించారు. అట్టహాసంగా జరిగిన ఈ సభలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, జడ్పిటిసి ఆముల నారాయణ, రామగుండం కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, బాలరాజ్‌కుమార్, దాతు శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, దొంత శ్రీనివాస్, పెంట రాజేష్, పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, దీటి బాలరాజు, చెరుకు బుచ్చిరెడ్డి, చల్లగురుగుల మొగిలి, ఎండి.హమీద్, నారాయణదాసు మారుతి తదితరులున్నారు.








## గోదావరిఖనిలో వీరబ్రహ్మేంద్ర స్వామిని
# దర్శించుకున్న కోలేటి దామోదర్



**గోదావరిఖని, ప్రభాతవార్త** శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 330వ ఆరాధ-భజన సప్తాహ మ హోత్సవాల సందర్భంగా గోదావరిఖని విరాట్‌నగర్‌లోని శ్రీకాశీశివలింగ సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాన్ని మంగళవారంతెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆయనను ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యావద్దేశమంతా విజయ దుందుబి మోగించే విధంగా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. భారత దేశం తెలంగాణ రాష్ట్రం మాదిరిగా శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు.

## ఎకరాకు 50వేలు పరిహారం చెల్లించాలి : ఎమ్మెల్యే ఈటల



**వీణవంక, ప్రభాత వార్త:** అకాల వర్షాలతో నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతులకు ఎకరాకు 50వేల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను ఆయనతో పాటు అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మార్చి నెలలో వడగళ్ళ వానతో వేల ఎకరాల్లో నష్టం జరిగినప్పుడు సిఎం హెలికాప్టర్లలో తిరిగి ఎకరానికి పదివేలు ఇస్తానని డబ్బులు రైతులకందలేన్నారు. ఈసారి నష్టం జరిగిన సిఎం పట్టించుకోరు, మంత్రులు స్పందించరు, ఇక్కడి రైతులు చస్తున్న పట్టించుకోరు. కానీ అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అని పక్క రాష్ట్రాలకు మీటింగ్‌లు పెడుతున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు పర్సంటేజ్ ల పేరుతో కాకుండా పారదర్శక నష్టాలు అంచనాలు తయారీ చేయాలని అన్నారు. తరుగు పేరుతో ధాన్యం కటింగ్ చేయకుండా చూడాలని రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ట్రాక్టర్ల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్ల దిగుమతి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మోటం వెంకటేష్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల పార్టీ... బిఆర్ఎస్

- అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతం - దేశానికే దిక్సూచిగా తెలంగాణ
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్





**హుజూరాబాద్, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పార్టీ అని, తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే మా పార్టీ సిద్ధాంతం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినోద్‌కుమార్ పార్టీ జెండాను అవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత నియోజకవర్గంలో మొట్టమొదటి అవిర్భావ వేడుకలను అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతుల ఆత్మహత్యలు, రక్తపాతాల వార్తలు వినేవారమని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులో తెలంగాణ లేవని అన్నారు. గతం తెలుసుకోకపోతే ప్రస్తుతానికి విలువ ఉండదని, తెలంగాణ రాకముందు ఎలా ఉందో ప్రస్తుతం ఎలా ఉందో పోల్చుకోవచ్చునని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే 27 ఏప్రిల్ 2001లో టిఆర్ఎస్ పార్టీ పెట్టుకున్నామని తెలిపారు. గోదావరి, కృష్ణ నదులు తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికి మన భూములన్ని బీడు పడి ఉండేవని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది ఎండ్లలో ఆరు ప్రాజెక్టులను నిర్మించుకొని తెలంగాణను సస్యశ్యామలంగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. తెలంగాణలో బొగ్గు గనులు అన్ని ఉన్నప్పటికి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలన్ని ఆంధ్రాలో ఉండేవని, భద్రాద్రి, యాదాద్రి, ఎన్టీపిసి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగంలో తెలంగాణనే మొదటి స్థాయిలో ఉండే విధంగా అభివృద్ధి చేశామన్నారు. సమైఖ్యాంధ్ర అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారంలో ఉంటుందని, విద్యుత్ తీగలపై బట్టలు ఆరేసుకోవచ్చు అన్నారని పేర్కొన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి మొన్ననే బిజెపి పార్టీలో చేరారని, ఆ పార్టీలో ఉన్న ఈటల రాజేందర్ కిరణ్‌కుమార్‌రెడ్డిని తీసుకువచ్చి విద్యుత్ తీగలపై బట్టలు ఆరబెట్టమని చెప్పాలని అన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యాం ఉక్కు ఫ్యాక్టరీ, జాతీయ రోడ్లు అడిగామని కానీ బిజెపి ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా జాతీయ రహదారుల నిర్మాణాల కోసం 30 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్తున్నారని, మనం కొనుగోలు చేసే పెట్రోల్, డిజిల్ ధరలోనే జాతీయ రహదారుల సెస్ పేరుతో ఇప్పటికే 35 వేల కోట్లు కట్టామని, తెలంగాణకు ఇంకా 5 వేల కోట్లు కేంద్ర ఇవ్వాలని తెలిపారు. గతంలోనే కరీంనగర్, హసన్‌పర్తి నూతన రైల్వే లైన్ సర్వే అయిపోయి రిపోర్ట్ పంపామని, మళ్ళీ రీ సర్వే అంటూ, గ్రీన్ సిగ్నల్ అని బండి సంజయ్ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నరేంద్ర మోడి ప్రధాని అయిన తర్వాత విదేశిల్లోని నల్ల డబ్బును తీసుకువచ్చి జన్,ధన్ ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ. 15 లక్షలు వేస్తామని చెప్పాడని, ఏ ఒక్కరి అకౌంట్‌లో కనీసం 15 పైసలు కూడా వేయ్యలేదని అన్నారు. 33 మెడికల్ కాలేజిలు నిర్మించామని, మేం చదువుకున్న సమయంలో మూడు మెడికల్ కాలేజీలు ఉండేవని 300 సీట్లు ఉండేవని, ప్రస్తుతం ఎనిమిది వేల సీట్లు ఉన్నాయని తెలిపారు.

**- ఒక్క అవకాశం ఇవ్వండి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేస్తా**

**- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి**

హుజూరాబాద్ ఎమ్మెల్యే తనకు ఒక్క అవకాశం ఇస్తే హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ... తనకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా తనకు భాద్యతలు అప్పగించినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గతంలో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి అభివృద్ధి కోసం పని చేయలేదని అన్నారు. ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేశారని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు తెచ్చుకుందామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. రేవంత్‌రెడ్డి కంటే ముందే ఈటల రాజేందర్ రేవంత్‌రెడ్డికి 25 కోట్లు ఇచ్చాడని చెప్పానని అన్నారు. వేం నరేందర్‌రెడ్డి కొడుకు నిశ్చితార్థంలో ఈటత రాజేందర్, రేవంత్‌రెడ్డిల అగ్రిమెంట్ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్ పర్సన్లు గందె రాధిక, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్‌రెడ్డి, ఇనుగాల పెద్దిరెడ్డి హుజూరాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్‌తో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** అన్నదాత సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని కాల్వశ్రీరాంపూర్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రంరెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జాంపేట, తారుపల్లి, మల్యాల, పందిళ్ళ, లక్ష్మీపూర్ గ్రామాల్లో కాల్వశ్రీరాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రంరెడ్డి,ఎంపీపీ నూనేటి సంపత్‌తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల సెంటర్‌లో ఎలాంటి అవకతవకులు జరగకుండా కొనుగోలు ప్రక్రియ సాగించాలని సెంటర్ నిర్వాహకులకు చైర్మన్ రామచంద్రం రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతుల దళాలను మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కామెడీ సంధ్యా వెంకటరెడ్డి, సర్పంచ్‌లు పుప్పల నాగార్జున్‌రావు, బైరం రమేష్,లంక రాజేశ్వరి, దాసరి లావణ్య, బండ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గూడెపు జనార్ధన్ రెడ్డి, రామచంద్రం,రావి సదానందం, సింగిల్ విండో డైరెక్టర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలి



సిఎం కెసిఆర్ పంటనష్టంపై వెంటనే అధికారులతో అంచనాలు వేయించాలి
రిజర్వేషన్లు మత ప్రాతిపదికన కాదని,సామాజిక వెనుకబాటు తనంపై కల్పించారు
బలహీన వర్గాలకు రిజర్వేషన్లు 40 శాతానికి పెంచాలి
రైతులకు పరిహారం ఇచ్చేందుకు జాతీయ విపత్తుగా ప్రకటించాలి
పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతలకు జాతీయ విపత్తు కింద పంట నష్టపరిహారం అందజేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హోం శాఖ మంత్రిగా స్థానిక సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేయాల్సిందిపోయి, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్నట్లు రిజర్వేషన్లు కేవలం సామాజిక వెనకబాటుతనం ప్రాతిపదికనే కల్పించారు. మత ప్రాతిపదికన కాదని అమిత్‌షా తెలుసుకోవాలని హితవు పలికారు. న్యాయస్థానం పరిశీలనలో ఉన్న రిజర్వేషన్ అంశంపై అమిత్‌షా వ్యాఖ్యలు చేయడం కోర్టు దిక్కరణ కిందకు వస్తుందనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్లు మించవద్దనే నిబంధన తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కాంగ్రెస్ మద్దతు పలుకుతుందని, నిబంధన తొలగించి, రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పించాలన్నారు. 60 శాతం ఉన్న బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్ 40 శాతానికి పెంచాలన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతిపక్షాన అభ్యర్థులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఖర్చు భరిస్తానని సిఎం కెసిఆర్ అన్నట్లు సీనియర్ పాత్రికేయులు రాజ్దీప్ సర్దేశాయి చెప్పడంపై ఎందుకు విచారణ చేసే కుట్ర దాగి ఉందన్నారు. కేవలం రాజకీయ పబ్బం గడుపుకునేందుకు మత విద్వేషాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, పిసిసి మైనార్టీ సెల్ సెక్రెటరీ మోయిజోద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, జగిత్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్, రాధాకిషన్, మహిపాల్, రాజేష్, స్వామిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులకు మానసిక ఉల్లాసం చాలా అవసరమని, తద్వారా వారికి ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, స్థానిక కొత్తపల్లిలోని ఇ టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలపై ఆసక్తిని పెంపొందించటానికై, పట్టు సాధించటానికై ఉల్లాసభరితమైన కార్యక్రమాలు తప్పనిసరి అని తెలుపుతూ విద్యార్థులకు అన్ని రకలుగా ప్రోత్సహన్ని కలిగించాలని చెప్పారు. దీని అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై పలు వినోదాత్మక కార్యక్రమాలు తెలపాలని, వాటిలో పాల్గొనేలా ఉత్సాహన్ని కలిగించి ముందంజలో ఉండే విధంగా చెప్పాలని తెలిపారు. నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులందరు కూడా విధిగా వివిధ వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని చెప్పారు. వేసవిలో విద్యార్థులకు సమయం సద్వినియోగపడేలా పలు వినోదాత్మక కార్యక్రమాలను, విషయ పరిజ్ఞానం పెంపుదల లక్ష్యంగా ముందుకు కొనసాగించేటందుకు కృషి చేస్తున్నామని, ఆ ప్రక్రియలో విజయవంతలమవుతున్నామని, పలు అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే విద్యార్థులను సంస్కృతి పట్ల పట్టు పెంచడానికై, పటిష్టం చేయాటానికై పాఠశాలలో విభిన్న రంగాలలో నిపుణుల సమక్షంలో శిక్షణ శిబిరాన్ని పాఠశాలలో 21 రోజులపాటు ప్రతి రోజు ఉదయం 3 గంటలు అనగా ఉదయం 8 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు వివిధ అంశాలలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 200 పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నారని చెప్పారు. శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు స్విమింగ్, హైండ్ రైటింగ్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెబుల్‌టెన్నిస్, గణితం, క్రికెట్ తదితర విభాగాలలో నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని విద్యార్థులందరు వినియోగించుకొని శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరు సామూహికంగా వివిధ క్రీడలలో పాల్గొని వివిధ స్థాయిలలో ప్రదర్శిస్తు ఉత్తమంగా, ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భఖ్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకుని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపుగా 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు బీజేపీ మద్దతు

- ఎస్మా ప్రయోగించి ఉద్యోగాల నుంచి తొలిగిస్తామని బెదిరిస్తారా?
- ఆర్టిజన్లకు విద్యుత్ సంస్థ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**కరీంనగర్ ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి సమ్మె చేయనున్న విద్యుత్ ఆర్టిజన్లకు బీజేపీ రాష్ట్ర శాఖ మద్దతు ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో పర్యటిస్తున్న బండి సంజయ్ కుమార్‌ను, కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు మధుకుమార్, రవీందర్‌రెడ్డి తదితరులు కలిసి సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ.. ఆర్టిజన్ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ సమ్మె ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. నేటి సమ్మెను భగ్నం చేసేందుకు ఆర్టిజన్లను ముందస్తుగా అరెస్టులు చేస్తూ బెదిరింపులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరిస్తూ ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడంతోపాటు ఆర్టిజన్లకు విద్యుత్ సంస్థలో రూల్స్‌న వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టిజన్ల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.

## కార్మిక ఆత్మీయ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

- మే 1న కార్మికులకు సంక్షేమ చెక్కులను పంపిణీ చేయాలి - కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రభాతవార్త:** మే 1న కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మే 1, 2న కార్మిక ఆత్మీయ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కార్మిక శాఖ, వివిధ సంక్షేమ శాఖల అధికారులతో మే డే ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మే 1,2న కార్మిత ఆత్మీయ సంబరాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కార్మికులుగా గుర్తింపు పొందిన లబ్ధిదారులందరిఈ పరిహార చెక్కులను పంపిణీ చేయాలని సూచించారు. సిఎస్‌సి హెల్త్ కేర్ ద్వారా నేటి నుండి మేడే వరకు హెల్త్ క్యాంపులను నిర్వహించాలన్నారు. వివిధ రక్తపరీక్షల, ఉపిరితిత్తులు, కంటి, చెవి, ఇసిజి మొదలుగా 132 రకాల వైద్యపరీక్షలను ఉచితంగా అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో కార్మిక సంక్షేమ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి మే 1 నాడే భూమి పూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్మిక శాఖ అధికారి రమేష్‌బాబు, చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సంపత్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్, సహాయ ఎంవిఐ రజినిదేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, సిఎస్సి హెల్త్ కేర్ అధికారి, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఇఐఆర్ పోర్టర్ ద్వారా రికవరీ చేసిన ఫోన్‌లను బాధితులకు అప్పగించిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మోబైల్ ఫోన్‌లను రామగుండం సిపి రెమా రాజేశ్వర సోమవారం బాధితులకు అప్పగించారు. రామగుండం కమీషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తమ ముబైల్ ఫోన్‌లను బాధితులు పోగొట్టుకోగా ఆ విషయంలో వారి ఆధార్ కార్డులను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఇఐ నెంబర్లను పోర్టల్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి అప్లోడ్ చేయగా, సిఇఐఆర్ వారు ముబైల్ ఫోన్లను బ ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్‌లోకి వెళ్లి వారి మొబైల్స్‌లలో సిమ్ కార్డు వేసిన వారి వివరాలు తెలుసుకొని 5 ఫోన్‌ల వివరాలు రామగుండం సైబర్ క్రైమ్ వారికి తెలుపగా, వారి నుంచి ముబైల్ ఫోన్స్‌ను రికవరీ చేశారు. ఈ ఫోన్స్‌ను సోమవారం రామగుండం కమీషనరేట్‌లోని సిపి ఛాంబర్‌లో సిపి రెమా రాజేశ్వరీ బాధితులకు అప్పగించారు. పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, జైపూర్ ఎసిపి నరేందర్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి ఎసిపి సదయ్య తదితరులున్నారు.



# భారీ వర్షానికి నష్టపోయిన వరి పంట



శంకరపట్నం, ప్రభాత వార్త: శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్, అంబాల్‌పూర్, మక్త, చింతగుట్ట, ఇప్పలపల్లి, కొత్తగట్టు, కేశవపట్నం, గద్దపాక, కన్నాపూర్, కాచాపూర్, మొలంగూర్, మెట్‌పల్లి, ముత్తారం పలు గ్రామాలలో రాత్రి తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాల కారణంగా వరిచేన్లు నేలమట్టమయ్యాయి. వేల రూపాయలు వెచ్చించి వరి పంట సాగు చేస్తే తీర చేతికి వచ్చే సమయానికి వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో వర్షంలో నేలపాలైన పంట తడిసిన వడ్లను చూసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యింది. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో లేదో అనే దిగులుతో ఉన్న రైతులు ఉన్నారని, కానీ వరుణ దేవుడి రూపంలో వరి ధాన్యాల వర్షార్పణం కావడంతో రైతుల గోస వర్ణణాతీతంగా మారింది. మండల పరిధిలో చేన్లను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన మండల వ్యవసాయ అధికారి విచారణలో సుమారు ప్రాథమిక అంచనా ప్రకారం 1015 ఎకరాల పంట నష్టపోయినట్లుగా విచారణలో వెల్లడైంది. ఈ పంట నష్టపరిహా రానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించా లని రైతులు కోరారు. విచారణ జరిపిన నివేదికను పై అధికారులకు పంపి యనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ విచారణలో ఏఈఓలు సుమలత, లక్ష్మి ప్రసూన, రాజు, శైలజ, శ్రీవాణి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణం



వెల్గటూర్, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల లోని గోదావరి తీరాన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ పార్వతి కోటేశ్వర స్వామిల కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అందంగా అలకరించిన వేదికపై పార్వతి కోటేశ్వరుని ఉత్సవ విగ్రహాలను ఆశీనులు గావించి అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, వేద మంత్రోచ్ఛరణల తో వారి వివాహ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు, పుస్తె, మట్టెలు, తలంబ్రాలు తీసుకురాగా మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు వెల్గటూర్ మాజీ ఎంపిపి, భారాస రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి లింగయ్య, జెడ్పిటిసి బి.సుధారాము స్వామి, ఆలయ ఈవో కాంతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మాజీ ఆలయ చైర్మన్ పదిరా నారాయణరావు, గోలి రత్నాకర్, గూడ రాంరెడ్డి, చల్లూరి రామచంద్రంగౌడ్, జూపాక కుమార్, రవితేజ, గాజుల సతీష్, కనపర్తి సుధాకర్‌రావు, పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



గొల్లపల్లి, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను గొల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశాల్లో భాగంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ధర్మపురి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నటువంటి బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా ముందుగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆ తర్వాత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, అమరవీరులకు నివాళులర్పించి ధర్మపురిలో నిర్వహిస్తున్నటువంటి ప్రతినిధుల సమావేశానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేందర్, ఎంపిపి నక్క శంకరయ్య, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్ల అధ్యక్షుడు డా.రాజసుమన్‌రావు, వందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లం రమేష్, ప్రధాన కార్యదర్శి చొటపల్లి తిరుపతి, ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సభ్యుడు మారంపల్లి బాబు, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, సర్పంచులు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన మేడిపల్లి సత్యం



కొడిమ్యాల, ప్రభాతవార్త : అకాల వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. రాళ్ల వానకు దెబ్బతిన్న తడిసిన ధాన్యం పరిశీలించి రైతులను ఓదార్చారు. గతంలో మునుపెన్నడు లేనంత రాళ్ల వర్షం కురిసింది. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ముఖ్యమంత్రి పంటనష్ట పరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం జీవన్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కాదారి మల్లేశం, నాగభూషణంరెడ్డి, ఎంపిటిసి సభ్యులు జామల్పూరి రాజేందర్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు జితేందర్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, చిరంజీవి, పిడుగు లక్ష్మారెడ్డి, చంద్రమోహన్, మహంకాళి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు కవ్వం మధు, తదితరులు పాల్గొన్నారు.

## పంటల నష్టం పై అంచనాలు తయారు చేస్తున్నం

### - జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్



మల్యాల, ప్రభాత వార్త: ప్రకృతి వైపరీత్యాల రీత్యా కురుస్తున్న అకాల వర్షం వల్ల నష్టపోయిన పంటల నమోదుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అంచనాలను తయారు చేస్తున్నామని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం మల్యాలలో పంటల నష్టం పై వ్యవసాయ అధికారులు పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు వడగళ్ళ వాన మూలంగా నష్టపోయిన పంటల జాబితా అంచనాలను తయారు చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ ప్రధాన కార్యదర్శి ఆదేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు జగిత్యాల జిల్లాలో మార్చి 25 నుండి ఏప్రిల్ 23 వరకు అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం అంచనాలను తయారు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఇందుకుగాను వ్యవసాయ అధికారులు, సహాయ సంచాలకులు, ఏఈవోల ఆధ్వర్యంలో పంట నష్టం వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నష్టం అంచనా జాబితాను వచ్చే మే 2 లోగా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని కూడా ఆయన తెలిపారు. జిల్లాలో నష్టపోయిన రైతులకు పరిహారం అందజేసేలా కృషి చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు.

## ఓదెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని ఓదెల, భాయమ్మపల్లి, హరిపురం, పోత్కపల్లి, ఇందుర్తి, గోపరపల్లి, కొలనూర్, గుండ్లపల్లి, అబ్బిడిపల్లి, జీలకుంట, కొమురే, భీమరపల్లి, మడక, శానగొండ, రూపు నారాయణ పేట, లంబాడి తండా, కనగర్తి, పిట్టల ఎల్లయ్యపల్లి, గుంపుల, గూడెంతో పాటు వివిధ గ్రామాలలో పార్టీ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... సిఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రజల మౌళిక వసతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని అన్నారు. ఓదెల మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, నాయకులు బుద్దె పోశెట్టి, చింతం వెంకటస్వామి, బోడకుంట నరేష్, చింతం మొగిళి, మహేందర్, వంగ రాయమల్లు, నరసింగం, నూతి శంకర్, ఎల్లయ్య, కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలలో పాల్గొన్న నాయకులు మండల ఎపార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం అబ్దుల్ కలాం స్టేడియంలో ధ్రువ పాండవ్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న భారత్ జాగృతి కప్ టి 20 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహద పడుతాయని, క్రికెట్ పోటీలను క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మే 10 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో గెలిచిన జట్టుకు 1,50,000 ప్రైజ్ మనీ, రన్నర్ ఆప్‌కి లక్ష రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి మ్యాచ్‌లో ఎస్ఆర్ఆర్ క్రికెట్ క్లబ్ మంచిర్యాల జట్టు మొదటగా బ్యాటింగ్ చేసి 20ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన డిసిపి కరీంనగర్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 130 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఎస్ఆర్ఆర్ క్రికెట్ క్లబ్ మంచిర్యాల జట్టులో నారాయణ తేజ నాలుగు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. నారాయణ తేజ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, ఆర్జీ 2 సీనియర్ పివో వేణుగోపాల్, నాగెల్లి సాంబయ్య, జాగృతి నాయకులు కండెం సురేష్, పాశం శ్రీనివాస్ యాదవ్, శశ్వంత్ రెడ్డి, కొండ్ర స్టాలిన్ గౌడ్, ధ్రువ పాండవ్ ఆర్గనైజర్స్ కొండం నర్సింహ రెడ్డి, మబ్బు శంకర్, దొండపాటి ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్ యాదవ్, ఎస్వాఆర్ రెడ్డి, మాధవ్, ఆదిత్య, మధూకర్, మబ్బు శ్రీనివాస్ తదితరులున్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాజీ మంత్రి, బిజెపి చేరికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యాలు చేశారని ఖండిస్తూ బిజెపైం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికిన దొంగ, రియల్ ఎస్టేట్ భూ కబ్జాల దొంగ, బ్లాక్ మెయిలర్ రేవంత్ రెడ్డని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుల తాకిడి తట్టుకోలేక రేవంత్ ఆగమాగమై హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై ఇష్టమైన రీతిలో మాట్లాడటం సరికాదని అన్నారు. మరోసారి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జక్కుల నరహరి, మామిడాల రాజేష్, కర్రావుల డేవిడ్ రాజు, మిట్టపల్లి సతీష్ కుమార్, గాండ్ల స్వరూప, ఈదునూరి చిరంజీవి, బుంగ మహేష్, బూడిద రమేష , మామిడి సంపత్, అద్దూరి రాజేష్, కుమ్మరి మల్లేష్, రావుల స్వరాజ్, గొట్టెముక్కల నారాయణ చారి, బండి రాము, కన్నూరి భాస్కర్, లంక వినోద్, చిలుముల సాగర్, బొంత రాజ్‌కుమార్, రొడ్డ శివ, బిజెపి నాయకులున్నారు.

# ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆసుపత్రుల్లో పని చేసే వారికి అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి అగ్ని మాపక స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, పలు ఆసుపత్రులు, పాఠశాలలు, ముఖ్యమైన వాణిజ్య సంస్థలలో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం పెద్దపల్లిలోని కమాన్ వద్ద ఉన్న బాలాజీ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేయాల్సిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు, నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించే తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్ని ప్రధాన అగ్నిమాపకుడు పి.మహేందర్ రెడ్డి, వాహన చోధకుడు పి.చంద్రయ్య, అగ్నిమాపకులు ఎం.ప్రవీణ్ కుమార్, కె.శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో ఏర్పాటు చేసిన సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాం ముఖ్య అతిథిగా హాజరై, ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి సమ సమాజ స్థాపనే లక్ష్యంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని, అందర తమ కమ్యూనిటీతోపాటు సంఘంలో ఉన్న ప్రతీ ఒక్కరూ అభివృద్ధి చెందితేనే అది సాధ్యమవుతుందని డైరెక్టర్ అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంస్థ ఎంతైనా ఖర్చు చేస్తుందని, కమ్యూనిటీ కోసం నిర్మించిన ఈ కార్యాలయంలో అంబేద్కర్ సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా ఉపయోగపడుతుందని జిఎం అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు, టిబిజికెఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోని నాగేశ్వర రావు, సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇ.నరాజేశ్వర రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి, ఎస్సీ లైజనింగ్ అధికారి జి.రాజేంద్ర ప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యులు కనుకుల తిరుపతి, ఎన్.వి.రావు, డి.సురేందర్, ఇరుగురాల శ్రీనివాస్, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివిరమణ, సంక్షేమాధికారి సురేందర్ తదితరులున్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని దుబ్బపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గర్రెపల్లి సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ శ్రావణ్, ఉప సర్పంచ్ రేకుల లలితమ్మ గోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఎర్రం విజయ రమణారెడ్డి, వార్డు మెంబర్స్ పల్లె బుచ్చిరెడ్డి, పెండ్యాల అంజలి రామ్ రెడ్డి, గ్రామ రైతులున్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను పరిశీలించిన అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం, పోతారం, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి గ్రామాలకు సంబంధించిన ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను అధికారులు సోమవారం పరిశీలించారు. ఈజీఎస్‌లో భాగంగా కెనాల్ కాలువల వద్ద మొక్కలు నాటేందుకు అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఇఇ రాజేంద్ర నాథ్, ఎఇ సంయోద్దీన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాధవ్, ఈజీఎస్ ఇసి రాజేశం, ఎపిఓ దయామణి, టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యం

**- కమాన్‌పూర్ మండల అధ్యక్షునిగా వైనాల రాజు ఎన్నిక**

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యమని కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన అధ్యక్షులు వైనాల రాజు అన్నారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసినందుకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సోమవారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వైనాల రాజు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు కమాన్‌పూర్ మండల అధ్యక్ష పదవికి కృషి చేసిన తొట్ల తిరుపతి యాదవ్‌తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో డిజిఎంగా విధులు నిర్వహిస్తున్న గోవింద రావు మందమర్రి ఏరియా ఆర్‌కె ఓసిపికి ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏరియా ఇన్‌ఛార్జి జిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలోసోమవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఎస్ఓటూజిఎం రాంమోహన్, సిఎంఓఎఐ అధికారి, 11వ గని ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి నరేన్ చక్రవర్తి, అధికారులు ఆంజనేయులు, అభిలాష్ తదితరులున్నారు.

## మేడే స్ఫూర్తితో పోరాడుదాం

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు**



గోదావరిఖని, ప్రభాతవార్త.

మేడే స్ఫూర్తితో సామాజిక భద్రత, పని గంటల తగ్గించాలని పోరాడుదామని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1886 మే చికాగో పోరాటం 8గంటల పనిని సాధించారని గుర్తు చేశారు. సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, డిమాండ్స్ సాధనకై మరింత ఐక్యతతో మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే వేడుకలను అన్ని వర్గాల కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడే వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు ఆడేపు శంకర్, గుమ్మడి వెంకన్న, కలవల రాజమల్లు, ఎ.మల్లయ్య, తీగుట్ల రాములు, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్ తదితరులున్నారు.

## ఈ నెల 28న హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

**- టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 28న హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, విగ్రహం ఏర్పాటుతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల వర్గాలకు న్యాయం చేసినట్లు కాదని అన్నారు. ఏర్పాటుతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల వర్గాలకు న్యాయం చేయాలని పలు డిమాండ్లపై ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పిడుగురాళ్ల సంతోష్, అల్లెపు తిరుపతి, జక్కం కవిత, పొన్నం రజిత, కొయ్యడ శివరాం, మంద మొగిలి, అందె రాంబాబు తదితరులున్నారు.

## సమస్యలపై డైరెక్టర్ పాకు వినతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నెలకొన్న పలు సమస్యలపై సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాంకు టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. యైటింక్లయిన్‌కాలనీకి నిరంతరం శుద్ధ జలం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, యైటింక్లయిన్‌కాలనీలో 670 టివన్ క్వార్టర్స్ కూల్చివేసి డబుల్ బెడ్ రూం క్వార్టర్లు కట్టించాలని, డి నుంచి సి గ్రేడ్, సి నుంచి బి గ్రేడ్‌కు ప్రమ ఓషన్లు, ఈపి ఆపరేటర్లకు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని, ఎండి క్వార్టర్లలో కార్ల పార్కింగ్‌కు షెడ్లు నిర్మించాలని ఈ వినతి ద్వారా ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాంకు టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ కోరారు.

## నష్టపరిహారం చెక్ అందజేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ పికె రామయ్య కాలనీకి చెందిన పాలవేణి స్వప్న గత సంవత్సరం 2022 జూన్ నెలలో మంచినీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మరణించింది. విద్యుత్ సాక్‌తో మరణించి బాధితులకు టిఎస్ఎన్‌పిడిసిఎల్ బీమా కింద వర్తించే 5లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కోసం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ విద్యుత్ అధికారులకు దరఖాస్తు చేయగా, సోమవారం రామగుండం డివిజనల్ ఇంజనీర్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా చె క్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మడిపల్లి మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం చేసిన యువకుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి పర్శ మధునమ్మ అనారోగ్యంతో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆమెకు రక్త అవసరం పడింది. తన స్నేహితుల ద్వారా విషయం తెలుసుకున్న తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకకర్త ఈదునూరి విజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ఆపదలో రక్తదానం చేసి ఆదుకున్న దాత విజయ్‌కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపగా, పలువురు అభినందించారు.

## సిసి డ్రైన్ నిర్మాణం పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డులో సాధారణ నిధులు 7.2లక్షలతో చేపడుతున్న సిసి డ్రైనేజీ నిర్మాణం పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి సోమవారం కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మితో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో రానున్న రోజులోల పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేసి స్వచ్ఛ పెద్దపల్లి పట్టణంగా తీర్చిదిద్దడమే కౌన్సెల్ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు బొంకూరి భాగ్యలక్ష్మి, సురేందర , సణ్ఫ్ణ, షాహిదా సాబీర్ ఖాన్, కుర్మపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఏఈలు సతీష్, మనోహర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పెద్ద కల్వలలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం పెద్ద కల్వలలో రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ కారెంగుల రమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారు ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అవసరం ఉన్న వారికి కళ్ల జోళ్లు, మందులు ఉచితంగా అందిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ రమేష్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి రణదీర్, కంటి వైద్య నిపుణులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ కుమారుని జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కుమారుడు ప్రతిక్ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడిలో ప్రతిక్ పేరుపై ప్రత్యేక పనూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాదం విజయానంద్, ఎండి.ముస్తాఫా, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యుగేంధర్, సమ్మె స్వప్న, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, నాయకులు ఫజల్, కుడిదెల శివ, అనుమ సత్యనారాయణ, రాసమల్ల కిరణ్, అడప క్రిష్ణ తదితరులున్నారు. రామగుండం తబితా ఆశ్రమంలో అష్రాఫ్ ఖాన్, రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తబితా ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**- బిజేపి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు - సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**గంగాధర ప్రభాతవార్త:**
తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలలో అజేయ శక్తిగా ఎదుగుతుందని వాటి లక్ష్యంగా పనిచేస్తున్నామని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని మదురనగర్ గ్రామంలో విఏఎస్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి ప్రతినిదుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నాయకులు కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఒంటరిగా ఎదురులేని శక్తిగా నిలిచిందని అన్నారు. 2001లో ప్రారంభమైన ఉద్యమం నేటికి కొనసాగుతుందని, గతంలో నెర్రెలు బారిన నేలలు, బీడు భూములు కనిపించేవి కాని ముఖ్యమంత్రి కెసిఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ బూములు నేడు పచ్చబడ్డాయని అన్నారు. ఎటు చూసిన పచ్చని పంట పొలాలు దర్శనం ఇస్తున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ ఏడెండ్లలో కెవలం ఆసర పెన్షన్లకు 48 వేల కోట్లు మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తుకు 45 వేలు కోట్లు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీళ్ళు ఇచేనచందుకు 48 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. 2018 అసెంబ్లి ఎన్నికల్లో నమ్మకంతో ముఖ్యమంత్రి కెసిఆర్ టికెట్ ఇస్తే మంత్రి కెటిఆర్ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ రాజ్య సభ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ ఆశీస్సులతో నాయకులు కార్యకర్తల కృషితో ప్రజలు నన్ను దీవించి ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి స్థాయి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం




**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని క్రిసెంట్ ఆంగ్ల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ అయ్యాజ్,టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్,ఎస్సై రాజావర్ధన్,హాజరై వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించారు.అనంతరం పలువురు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరించాయి. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాల అధినేత సయ్యద్ అయ్యాఆజ్ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న రోజులలో మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోని పాఠశాలకు తల్లిదండ్రులను మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గత 25 సంవత్సరాలుగా క్రిసెంట్ పాఠశాలలు స్థాపించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దామన్నారు. పిల్లలను బాధ్యతగా తీసుకొని జీతాలకే పరిమితం కాకుండా క్రిసెంట్ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కష్టపడుతున్నారని ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్నానన్నారు. గత 25 సంవత్సరాలుగా క్రిసెంట్ పాఠశాలను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నసీర్,సర్పంచులు మంత్రి సంగీత,బండ రవీందర్‌రెడ్డి,ఆరెల్లి సుజత రమేష్,పెగడపల్లి ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కామెడీ సంధ్య వెంకటరెడ్డి,పెగడపల్లి ఉపసర్పంచ్ సుఖేందర్‌రెడ్డి,ఉపాధ్యాయులు బూరకి రాజీర్,విద్యార్థులు తదితరులున్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**వేములవాడ, ప్రభాతవార్త :**
అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో అకాల వర్షాలకు నష్టపోయని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నెలలపాటు కష్టపడి అన్ని ఒడిదొడుకులను ఆర్థిక పరిస్థితులను తట్టుకొని తీరా పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం ఫసల్ భీమా యోజన ద్వారా ఇలాంటి సందర్భాలలో నష్టపోయిన రైతులను ఆదుకుంటే కేసీఆర్ మాత్రం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులకు అందాల్సిన ప్రయోజనాలను రాకుండా చేస్తున్నాడని ఇప్పటికైనా కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఎంపీపీ బండ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎదురుగట్ల ఉపసర్పంచ్ పొన్నం మహేష్, పాల్గొన్నారు.

## రెపరెపలాడిన బిఆర్ఎస్ జెండా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగురవేసి రెపరెపలాడించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో వెంకటాపూర్ వద్ద జరిగిన ప్లీనరీ సమావేశంలో పాల్గొనడానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలు పనిలేకుండా ప్రజలతో మమేకమై వారి అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఎంపీపీ జనగామశరత్‌రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్లీనరీకి తరలివెళ్లారు.

## వాడవాడల జెండా పండుగ వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



భారత రాష్ట్ర సమితి మూడవసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని భారతీయ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి అన్నారు. జెండా పండుగ సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు మాడ కొండల్‌రెడ్డి, బూర్ల సింధుజ,గొల్లె కావేరి భూమేష్,ఐలయ్యయాదవ్, దేవరనేని ప్రభావతి,చిలుముల సౌమ్య,గోపు విజేందర్‌రెడ్డి,తంగేళ్ల స్వప్న కుమార్‌లతో పాటు గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్న అనంతరం పెద్దపల్లిలో జరిగే టిఆర్ఎస్ విస్తృత సమావేశానికి తరలివెళ్లారు.

## మూడవసారి అధికారులకు రావడానికి కార్యకర్తలు కృషి చేయాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
భారతీయ రాష్ట్ర సమితి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు అన్నారు. టిఆర్ఎస్ జెండా పండుగ సందర్భంగా జూలపల్లి మండలంలో వాడవాడల టిఆర్ఎస్ జెండా ఎగరవేసి పెద్దపల్లిలో జరిగే నియోజకవర్గ స్థాయి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తల సమావేశానికి మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను తలించారు.

## కేంద్ర ఇంటలీజెన్స్ సిఐని తక్షణమే ఆరెస్టు చేయాలి

**-ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి - పౌరహక్కుల సంఘం**



**చొప్పదండి ప్రభాతవార్త:**
కేంద్ర ఇంటలీజెన్స్ బ్యూరో సిఐ గోపికృష్ణను పోలీసులు తక్షణమే ఆరెస్టు చేయాలని పౌర హక్కుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి బొడిగే శ్యాం ఆత్మహత్య చేసుకోవడానికి ఇంటలీజెన్స్ సిఐ గోపికృష్ణ కారణమని అయనను ఆరెస్టు చేయాలని కో రారు. ఈ మేరకు పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కరీంనగర్ కమిటి భూపాలపట్నం కు వెళ్లి శ్యాం కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలను తెల్సుకున్నారు. మృతుని భార్య సుజాత, కుమారుడు సంజయ్, కుమార్తె కావేరి కరీంనగర్‌లోని విద్యారణ్యపురిలో నివసిస్తున్నారని తెలిపారు. ఇంటలీజెన్స్ సిఐకి ఇరువై గుంటల భూమిని మద్యవర్తి అయిన బొడిగే శ్యాం కొనిచ్చారని, అదనంగా పది లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ తననే భూమి కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం వీరు చొప్పదండి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ఎస్సై ఉపేంద్రచారిని కలిసి వారి నివేదికను అందజేశారు. నిజ నిర్ధారణలో సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి అద్యక్షులు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యాక్షులు పుల్ల సుచరిత, గడ్డం సంజీవ్‌కుమార్, పోగుల రాజేశం, మోటపలుకుల వెంకట్, మార్వాడి సుదర్శన్, తదితరులు పాల్గోన్నారు.

## బండపల్లిని దిగ్బంధించిన పోలీసులు...

**- జంతువులను వేటాడే మారణాయుధాలు స్వాధీనం**

**- శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేయాలి**

**- డీఎస్పీ నాగేంద్రచారి**



__చందుర్తి, ప్రభాతవార్త :__ చందుర్తి మండలం బండపల్లి గ్రామాన్ని వేములవాడ సబ్ డివిజన్ పోలీసులు సోమవారం దిగ్బంధించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి ఆధ్వర్యంలో బండపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని దిగ్బందించారు. ఈ సందర్భంగా 36 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, 5 కిలోల ఈప్ప పువ్వు గుండా తయారీకి ఉపయోగించే పటికను స్వాధీనం చేసుకున్నారు. వేముల సురేష్ ఇంటివద్ద 16 చిన్న కలప దుంగలు, గోగుల బోరయ్య ఇంటి వద్ద ఒక కత్తి, 3 శిల్లలు, పల్లపు రాజయ్య ఇంటి వద్ద జంతువుల వేటకు ఉపయోగించే వల, బోను వైర్లు, కనకయ్య ఇంటి వద్ద జంతువుల వేటకు ఉపయోగించే వల బోను, వైర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన సరైన పత్రాలు చూపించి తీసుకెళ్లవచ్చున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ గ్రామ ప్రజల రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యల గురించి ప్రజలకు తెలిపారు. ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకోవడం, నేర రహిత గ్రామాలుగా చేయాలనే ఉద్దేశ్యం గురించి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిషేధించిన గంజాయి, గుట్కాలు, గుడుంబా అమ్ముతున్న వాటిని కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలపాలని వెంటనే చర్యలు చేపడతామన్నారు. మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసు లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. తనిఖీలు నిర్వహిండచం వలన నేరాలు రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చున్నారు. గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కొరకు సిసి కెమెరాలు అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు. భద్రతపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వాహనాల ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపితే చర్యలు తప్పవన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పాత వాహనాలు కొనుగోలు చేసే సమయంలో డాక్యుమెంట్లు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ కిరణ్, ఎస్‌ఐలు రమేష్, ప్రభాకర్, మహేందర్, నాగరాజు, ఆర్మడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**- ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్**

__తంగళపల్లి, ప్రభాతవార్త :__ తంగళపలి ్ల మండల కేంద్రంతో పాటు మండేపల్లి, రాళ్లపేట, ఓబులాపూర్ గ్రామాల్లో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మేలుకోరి గ్రామ గ్రామాన వరిధాన్య కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి రైతులు లాభాలు పొందాలన్నారు. రైతుల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచులు అంకారపు అనిత, గణప శివజ్యోతి, బాలసాని పర్శరాములు, నందగిరి నర్సయ్య, ఎంపిటిసిలు కోడి అంతయ్య, బుస్స స్వప్న, ఫ్యాక్స్ డైరెక్టర్లు మిర్యాల భాస్కర్ యాదవ్, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, పన్యాల ప్రమీల, బండి దేవేందర్ యాదవ్, కొమ్మెట పర్శరాములు, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, వారుడ సభ్యులు రెడ్డి పర్శరాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జయరాంరెడ్డి, నులుగొండ శ్రీనివాస్, కోడం సంధ్యారాణి, సద్ద శోభ, ఎగుర్ల కరుణాకర్, ప్రశాంత్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత**

__ముస్తాబాద్, ప్రభాతవార్త :__ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటి అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ముస్తాబాద్ రైతువేదికలో ప్రారంభించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత అన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు, ఇతరత్రా రైతు సమస్యలకు సంబంధించిన న్యాయసేవలు పొందడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని ఈ రైతు వేదికలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరపున ఎంపిక చేసిన ఇద్దరు పారాలీగల్ వారెంటీస్ అందుబాటులో ఉంటారని సమస్యలు ఉన్న రైతులు జిల్లా కేంద్రం వద్దకు రాకుండానే మండల కేంద్రంలోనే న్యాయ సలహాలు, సూచనలు పొందవచ్చని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీలేఖ, సౌజన్య, బార్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక అడ్వకేట్లు, లోక్ అదాలత్ సభ్యులు, సర్పంచ్ గాండ్ల సుమతి, మండల రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్ కుమార్‌రెడ్డి, తహసీల్దార్ మునీందర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఎంపిడివో రమాదేవి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, రైతులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ గుండం నర్సయ్య

**- కంటి అద్దాలు పంపిణీ చేసిన సర్పంచ్ సడిమెల సుజాత-ఎల్లం**

__ముస్తాబాద్, ప్రభాతవార్త :__ మండలంలోని మోర్రాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జడ్పిటిసి గుండం నర్సయ్య ప్రారంభించగా, కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సడిమెల సుజాత-ఎల్లం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమంతో రాష్ట్ర ప్రజలకు వైద్యులచే కంటి సమస్యలపై అవగాహన కల్పిస్తూ, దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి కంటి అద్దాలను ఉచితంగా అందిస్తూ పేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఉపసర్పంచ్ మెంగని శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, రామలక్ష్మణపల్లె సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డి, స్థానిక వార్డు మెంబర్లు, నాయకులు, ఎంపిడివో రమాదేవి, ఎంపివో ఆరీఫ్, వైద్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎస్ఐ రాజేష్

__ముస్తాబాద్, ప్రభాతవార్త :__ మండల కేంద్రంలో రాత్రి పెట్రోలింగ్ డ్యూటీలో భాగంగా ఇల్లంతకుంట ఎస్‌ఐ రాజేష్ అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో



వాహనాల తనిఖీలు చేస్తుండగా, వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్య స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుందని అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ అవసరం పడడంతో ఈ రాత్రివేళ ఏంచేయాలో దిక్కుతోచక మీవద్దకు వచ్చానని ఎస్‌ఐ రాజేష్‌కు తెలుపగా వెంటనే స్పందించిన ఎస్‌ఐ తనది బి పాజిటివ్ బ్లడ్ గ్రూపేనని అధైర్యపడవద్దని నేను బ్లడ్ ఇస్తానని ఆ వ్యక్తికి ధైర్యం చెప్పి డ్యూటీలో ఉండగానే ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఎస్‌ఐ రాజేష్‌కు రోగి బంధువులు కృతజ్ఞతలు తెలుపగా స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లుతో పాటు పోలీసు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

## పీఏసీఎస్ బంకు సేవలను వినియోగించుకోండి

__ముస్తాబాద్, ప్రభాతవార్త :__ మండలంలోని పోతుగల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంధన బంకు సేవలను రైతులు ప్రజలు వినియోగించుకోవాలని సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు అన్నారు. బదనకల్ మెయిన్ రోడ్డులో ఉన్న బంకులో డీజిల్ అందుబాటులో ఉందని త్వరలోనే పెట్రోల్‌ను కూడా అందుబాటులోకి



తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఆవునూరు, బదనకల్ వద్ద ఇంధన బంకులలో త్వరలోనే ఇరవై నాలుగు గంటల సేవలు అందుబాటులోకి రానున్నాయని రైతులు, ప్రజలు ఇట్టి సేవలను వినియోగించుకోవాలని పోతుగల్ పీఏసీఎస్ బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, డైరెక్టర్లు కట్ట బాపురావు, సతీష్ చందర్, కిరణ్, నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి ఆరాధన దినోత్సవం

**- సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**

__తంగళపల్లి, ప్రభాతవార్త :__ తంగళపల్లి మండల కేంద్రంలోని సత్యసాయి సేవా మందిరంలో సత్యసాయిబాబా 12వ ఆరాధన దినోత్సవ వేడుకలను సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతము, నగర సంకీర్తన, రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం భజన సందేశం, గర్భిణీలకు పండ్లు, ప్రోటీన్ పౌడర్‌లను పంపిణీ చేశారు. ఈ ఆరాధన దినోత్సవ వేడుకల్లో ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిడివో లచ్చాలు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, ఏపీవో నాగరాజులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అంకం వేణు, కోకన్వీనర్ బండి లక్ష్మణ్‌గౌడ్, నాగరాజు, గంగాధర్, శ్రీనివాస్, ప్రశాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగా రెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, కొండ బత్తిని త్రినాథ్, నాయకులు కొక్కుల నాగభూషణం, రాజేశ్వర్ రెడ్డి, అగంతం వంశీధర్, మంద తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్లు తాటిపాముల జగదీశ్వర్, కాటేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మిట్టపల్లి దశరథం, మున్ను, బొల్లారం నరేష్, సాగర్‌లు



పాల్గొన్నారు. అనంతరం గంగాధరలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో తలపెట్టిన బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశాలకు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులకు బోనస్ ప్రకటించాలి

**మల్యాల, ప్రభాత వార్త:**
రైతు ప్రభుత్వం మాది తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టినామని పదే పదే ప్రగల్భాలు పలికే రాష్ట్ర ప్రభుత్వం, రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఎలాంటి బోనస్ ఇవ్వకుండా ఫసల్ భీమా యోజన అమలు చేయకపోవడం దురదృష్టకరమని మల్యాల బిజెపి నాయకులు ఆరోపించారు. మంగళవారం వారు కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి తడిసిన ధాన్యంను పరిశీలించారు. వర్షంకు తడిసి ముద్దతై అట్టి ధాన్యం కొనుగోలు చేయమని రైస్ మిల్లర్లకు ఇప్పటికైనా ఆదేశాలిచ్చి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాకుండా రైతుకు వడ్లకు క్వింటాల్ కనీసం 300 రూపాయలు బోనస్ ప్రకటించాలని, నిజంగా రైతుల పై ప్రేమ ఉంటే వడగండ్ల వానకు పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ఎంపిటిసి రమేష్, బిజెపి మల్యాల



మండల అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్, పొన్నం సాయి కుమార్ గౌడ్, కుక్కల మధు, కరబూజ చక్రం గౌడ్, బండారి రాజు, సంకుర్తి వేణు, తాటిపాముల శ్రీకాంత్, నీలం రవి, జశ్వంత్, చందు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో వావిలాల గ్రామంలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.... ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న మలేరియా నిర్మూలన, ఈ వ్యాధీ పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వలన జరుగుతుందని, ఇతర మార్గాల ద్వారా కూడా ఈ వ్యాధీ రావచ్చని, వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన లేదా వ్యాధిగ్రస్తునికి వాడిన సిరంజీని వాడడం వలన కూడా ఈ వ్యాధీ వ్యాపిస్తుందని అన్నారు. ఈ ర్యాలీ లో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్



రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఎన్‌సిడి స్టాఫ్ నర్స్ స్వప్న, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ అన్ని వార్డులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఆయా కాలనీలో, గ్రామాల కూడళ్ళ వద్ద భారీగా హజరైనా కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాలనీల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి మిఠాయిలు పంచిపెట్టారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, 19వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, 20వ వార్డులో దేశిని రాధ సదానందంతో పాటు అన్ని వార్డులలో వార్డు కౌన్సిలర్లు జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం హుజురాబాద్ లో జరిగిన ప్లీనరీ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ గా తరలివెళ్లారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలివెళ్ళిన కార్యకర్తలు




**శంకరపట్నం, ప్రభాత వార్త:**
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోని తాడికల్, గద్దపాక, మొలంగూర్, కన్నాపూర్‌తో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... మానకొండూరులో జరిగే ప్లీనరీ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హజరై విజయవంతం చేయాలని తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉమ్మెంతల సరోజన, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం ప్లీనరీకి మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తిమ్మాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా సుస్సూలాపూర్‌లో మండల అధ్యక్షులు రావుల రమేష్, తిమ్మాపూర్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్లీనరీకి బయలుదేరి వెళ్ళారు.

## వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న కు నష్టపరిహారం అందించాలి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, అలాగే మొక్కజొన్న పంటలకు ఎకరానికి 30వేల రూపాయలను పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో ఐలయ్య యాదవ్ రైతులతో కలిసి దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి వరి పొలాలకు మందులు కొట్టి పంట చేతికొచ్చే సమయం ప్రకృతి వైపరీత్యం వలన వరి పంట, మొక్కజొన్న పంటలు దెబ్బతినడం రైతులకు చాలా నష్టం జరిగిందని, రాష్ట్రంలో పరిపాలించే ప్రతి ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అనే గొప్పలు చెప్పడమే కాదు, రైతులకు నష్టం జరిగే సమయంలో ఆదుకునే ప్రభుత్వమే నిజమైన రైతు ప్రభుత్వం అని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండేటి మహేందర్, మనోహర్, శ్రీనివాస్, ఈద మహేందర్, రాజయ్య, ఐలయ్య, తుమ్మల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత బోయిని ఓదమ్మ సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాత వార్త:**




ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత బోయిని ఓదెమ్మ సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ.... వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు నేత్రదాత కుమారుడు, కోడలు సదానందం లక్ష్మి, కూతుర్లు, అల్లుండ్లు గట్టక్క, కూరయ్య, సమ్మక్క, రామచంద్రం, మనెక్క, సదానందం, లక్ష్మి శంకర్, హరీష్ లకు డాక్టర్ భీష్మాచారి, కె. వెంకటేశ్వర్లు, సంతోష్, నవీన్, సారంగం జ్ఞాపికను అందజేసి ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, త్రివేది అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్

**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల**

**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధివైపు దూసుకెళ్తుందని తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులతో ప్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌తో పాటు నియోజకవర్గ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనతో పాటు ప్రస్తుత బిజెపి పాలనలో దేశంలో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, దేశ ప్రజల సమస్యలను గుర్తించి వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేశారని అలాగే మిషన్





కాకతీయ పేరుతో చెరువులు, కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీల సంక్షేమంతో పాటు మైనార్టీల సంక్షేమం కోసం వారు అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే దళితుల సంక్షేమం కోసం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా ఎదగడం కోసం కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కొందరు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు. సమావేశానికి ముందు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, నియోజకవర్గంలోని జడ్పీటీసీ సభ్యుడు బాదినేని రాజేందర్, జలందర్, సుధారాణి, ఎంపీపీ చిట్టిబాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

**- వందలాది ఎకరాల వరి పంట వర్షార్పణం**

**- కొనసాగుతున్న రైతు క 'న్నీటి చుక్కలు, ఓదార్వేది**

**- అకాల వర్షాలతో చిగురుమామిడి మండలం అతలాకుతలం**

**- కొనుగోలు కేంద్రాల్లోని వేలాది క్వింటాళ్ళ ధాన్యం వర్షార్పణం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** గత నాలుగు రోజున నుండి కురుస్తున్న అకాల వర్షాలకు చిగురుమామిడి మండలం అతలాకుతలం అయింది. ఆరుగాలం శ్రమించిన రైతుకు వరి పంట చేతికి వచ్చే సమయంలో వరుణ దేవుడు ఆగ్రహించి నీటి పాలు చేశాడని గుండెలు ఆవిసేలా లబో దిబో అంటున్నారు. వరుస అకాల వర్షాలకు పంట కళ్ళ ముందే వర్షార్పణం అవడం చూస్తు కలత చెందుతున్నారు. రైతు వరి కోత కోసి ధాన్యాన్ని కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత ప్రకృతి సృష్టించిన భీబత్సం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా కోతకు వచ్చిన వరి పంట నేలకు ఒరగడం, వడ్లు రాలిపోవడం, కోసిన వరి పంట పూర్తిగా తడవడం, కేంద్రానికి తెచ్చిన ధాన్యం సైతం తడిచి ముద్దగా మారడంతో దిక్కు తోచని స్థితిలో రోదిస్తున్నారు. మొక్కజొన్నతో బాటు కూరగాయ పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇక మామిడి రైతుల బాధ వర్ణణాతీతం. సరిగ్గా మామిడి క్రాపు చేతికి వచ్చి తెంపే దశలో అకాల వర్షంతో కాయలన్నీ రాలి నేల పాలైనాయని చిన్న ముల్కనూర్ గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం నాటికి పూర్తి స్థాయిలో సింగిల్ విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలు ప్రారంభం అయినప్పటికి కొనుగోలు ప్రక్రియ మాత్రం ఇంకా షురూ కాలేదు. ఈ లోగా ముంచుకు వచ్చిన అకాల వర్ష వర్ణ దేవుడు చేయాల్సిన నష్టాన్ని చేసి వెళ్ళాడు. కేంద్రాల్లో కొనుగోలుకు సిద్దంగా ఉన్న వేలాది క్వింటాళ్ళ ధాన్యం వరుస అకాల వర్షాలతో తడిచి ముద్దగా మారుతున్నాయి. కేంద్రాల్లోని ధాన్య



రాసులపై కప్పిన పరదాలు గాలికి కొట్టుకు పోతున్నాయని దీంతో ధాన్యం తడిచి కొన్ని చోట్ల మొలకలు కూడా వస్తున్నాయని రైతులు అంటున్నారు. ఇలా అకాల వర్షాల దాటికి మేక, గొర్రెలు, పశువులు సైతం చనిపోతున్నాయి. కొన్ని చోట్ల చెట్లు విరిగి పడి రోడ్డుకు అడ్డంగా పడి ఉండటం రాకపోకలకు తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. రాత్రి సమయం వరకు వాహనదారులు పడిన ఇబ్బందులు చూసిన గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం రాత్రికి రాత్రే రోడ్డుకు అడ్డంగా కూలిపోయిన చెట్లను తొలగించారు.

**అకాల వర్షాల దాటికి నేటికి నష్ట అంచనా వేయని అధికారులు...:** చిగురుమామిడి మండల వ్యాప్తంగా అకాల వర్ష దాటికి నష్టపోయిన పంట వివరాల నమోదు, నివేదిక, క్షేత్రస్థాయి పర్యటన వంటివి ఇప్పటి వరకు చేపట్టకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటనష్ట అంచనా నివేదిక గురించి మండల వ్యవసాయ అధికారిని మంగళవారం రోజున ప్రభాతవార్త వివరణ కోరగా మరో రెండు రోజుల్లోగా పూర్తి నివేదిక అందజేస్తామన్నారు. వరి, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తోటల ధ్వంసంతో బాటు కేంద్రాల్లోని వరి ధాన్యం పూర్తిగా తడిచి ముద్దైంది.





# అకాల వర్షంతో తడిసి ముద్దయిన వరిధాన్యం

**- నీట మునిగిన వరిధాన్యం కుప్పలతో రైతుల ఆవేదన**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** అకాల వర్షాలు రైతుల పాలిట శాపంలా పరిణమించింది. గంభీరఆవుపేట మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు వరిధాన్యం కుప్పలు తడిసి ముద్దయి మండల పరిధిలోని మల్లుపల్లి తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి కోతపట్టిన వరిధాననయం నీటమునిగాయి. వారం రోజులుగా పంటలు చేతికి వచ్చి రైతులు కోతపడుతున్న సమయంలో గత నాలుగురోజులుగా అకాల వర్షాలు కురుస్తుండడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కోతకు వచ్చిన వరిధాన్యం కల్లాల వద్ద ఎకనకడ అక్కడ కుప్పలు పోసి కొనుగోలు కేంద్రాలను విక్రయించే సమయంలో వర్షాలు పడడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. తడిసి ముద్దయిన ధాన్యం చూసి రైతులు కంట తడి పెడుతున్నారు. కోతకు వచ్చిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించే వరకు వరుణదేవుడు కనికరించాలని పలు గ్రామాల ప్రజలు ప్రార్థిస్తున్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో పోటెత్తాయి. ఈ సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలు అచరించి శ్రీ స్వామివారి దర్శనం కోసం పెద్ద ఎత్తున క్యూలైన్‌లో నిలబడ్డారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం, వాహనాల రద్దీతో కొండగట్టు పై జంక్షన్ వద్ద ట్రాఫిక్ స్తంభించింది. పార్కింగ్ సమస్య తలెత్తడంతో చాలా సేపు వాహనదారులు ఇక్కట్లు పడ్డారు.

# పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**- ప్రభుత్వానికి రైతుల భాదలు పట్టవా...? - హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాజకీయాలే తప్ప రైతుల భాదలు పట్టవా అని ప్రశ్నించారు. అకాల వర్షాల కారణంగా రైతులు పంట నష్టపోయి భాదపడుతుంటే అవిర్భావ సభల పేరుతో రాజకీయాలు చేస్తున్నాడని మండి పడ్డారు. పంగ సీజన్ వచ్చిందంటే ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించి సివిల్ సప్లై శాఖను సిద్ధం చేస్తుందని, కెసిఆర్ మాత్రం ఆ నిబంధనలు పట్టించుకోకుండా తాను చెప్పింది వేదం అన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. వారాల తరబడి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల కల్లాలో ధాన్యం పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో రైతుల నోట్లో మట్టి కొట్టినట్లు ధాన్యం వర్షం పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్లు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం కలెక్టరేట్ కార్యాలయంలోని ఛాంబర్‌లో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా రామగుండం రీజియన్‌కు సంబంధించి పలు విషయాల గురించి జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మినారాయణ, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్, ఆర్జీ 3 జిఎం టివి.రావు, ఎస్టేట్ జిఎం రవి ప్రసాద్, మంథని, పెద్దపల్లి ఆర్డీవోలున్నారు.

# మన ఊరు మనబడి పనుల పరిశీలన

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ నామాపూర్, ఆవునూరు గ్రామాల్లో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. రానున్న విద్యాసంవత్సరంలో పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. వారి వెంట సిఆర్‌పి కదిరె పర్శరాములు, ఎంఆర్‌సి స్టాఫ్ తుమ్మ రాజేందర్, ఆవునూరు హెచ్‌ఎం రాజు ఉన్నారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

**- ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 28 నుంచి నిరవధిక సమ్మె**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎడివల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి ముడిగాల పరుశరాం మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం పూర్తి అయ్యి నాలుగేళ్లు అవుతున్న తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో జారీ చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. జీవో 26 ప్రకారమే తమను రెగ్యూలరైజ్ చేయకుండా తాత్సారం చేయడం తగదని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా వెంటనే రెగ్యూలర్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసి, నాలుగు సంవత్సరాల సర్వీస్‌ను కలిపి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రొహిబిషన్ సమయాన్ని ప్రకటించకపోవడంతో ఉద్యోగ భద్రత లేక, టిఎ, డిఎ, హెచ్‌ఆర్ఎ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కొల్పోతున్నామని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఏప్రిల్ 13 నుంచి వివిధ రకాల నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే విధుల సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి శాంతియుత నిరసనతోపాటు సిఎంకు అడ్రస్ చేస్తూ పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టి నట్లు తెలిపారు. నేటి నుంచి డెలీ శానిటేషన్ రిపోర్టు యాప్‌ను అనిస్టాల్ చేస్తూ విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తూ జీవోను విడుదల చేయాలని వారు కోరారు. ఈ నెల 28 వరకు ప్రభుత్వం తరుపున ఎలాంటి స్పందన లేకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు కూడా సమాయత్తం అవుతున్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జక్కం భాను ప్రసాద్, జిల్లా కోశాధికారి అమ్జద్ పాషా, సహచర అధ్యక్షుడు ఎం.వేణు, ఎన్.సాగర్ రావు, ఎం.హరీష్, ఎండి.జుహిద్ తదితరులున్నారు.

# ఔదర్యాన్ని చాటిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తన ఔదార్యాన్ని చాటారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ భీమునిపట్నంకు చెందిన సార్ల అంజయ్య ట్రాలీ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆయన ఆదివారం మంచిర్యాలకు వెళ్తున్న క్రమంలో ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జీ దగ్గర అంజయ్య నడుపుతున్న ఆటో ట్రాలీని వెనుకాల నుంచి వచ్చిన కారు ఢీకొట్టడంతో అంజయ్య చెయ్యి ప్రమాద స్థలంలో తెగి పడిపోయింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అంజయ్యను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజయ్యను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం బాధితున్ని పరామర్శించారు. అతనికి ధైర్యం చెప్పి, మెరుగైన చికిత్స అందించాలని యశోద ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బిల్లులను తగ్గించాలని యాజమాన్యాన్ని కోరారు. కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయన వెంట సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్, అనుముల వేణు మాధవ్ ఉన్నారు.

# జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన నిరంతరం పోరాటం

**- రైతులందరిని ఒకే వేదికపైకి తీసుకవస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేసి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా కృషిచేస్తామని అదేవిధంగా జిల్లాలోని రైతులందరిని చైతన్యపరిచి వారిని ఒకేవేదికపైకి తీసుకవస్తామని పెద్దపల్లి జిల్లా జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడారు. తనకు జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్‌గా నియమించటానికి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బావు సహకరించారని ఆయన అన్నారు. తనను కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్‌గా నియమించినను తాను ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామాక పత్రాన్ని తీసుకున్న తరువాత తన కార్యచరణ ఉంటుందన్నారు. మంథని డివిజన్‌తో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతుకమిటీలను ఏర్పాటు చేసి రైతులను చైతన్యపర్చుటానికి తమ వంతుగా కృషిచేస్తామన్నారు. ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపుకు గురవుతున్న గ్రామాల రైతుల సమస్యలపైన పోరాటం చేస్తూ వారికి న్యాయం జరిగేవరకు కిసాన్‌సెల్ పక్షాన పోరాటం చేస్తామన్నారు. దీనిలో అన్ని గ్రామాల రైతులను బాగస్వాములను చేసేవిధంగా తమ కార్యచరణ ఉంటుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ధరణి కార్యక్రమంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి న్యాయం జరిగేవిధంగా చూస్తామన్నారు. ఆకాల వర్షాలతో రైతులు అనేకవిధాలుగా నష్టపోతున్నారని నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం ఇవ్వటం లేదని నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం చెల్లించేవిధంగా తమ పోరాటం ఉంటుందన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం హయాంలో రైతును అన్నివిధాలుగా ఆదుకుందని పంటనష్ట పరిహారం అందించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతును ఒక ఓట్ల యంత్రంగా వాడుకుంటుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రైతులను చైతన్యవంతుల్ని చేస్తూ వారిసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తామన్నారు. కాళేశ వ్రరం ప్రాజెక్టు ద్వార నష్టపోతున్న రైతులతో త్వరలో పెద్దఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించనున్నామని అంతకుముందు అన్ని గ్రామాల్లో రైతు కమిటీలనే ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా కిసాన్ సెల్ చైర్మన్‌గా ముస్కుల సురేందర్‌రెడ్డిని నియమించటం పట్ల కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, మాజీ సర్పంచ్ పెండ్రు సురేశ్‌రెడ్డి, మంథని కౌన్సిలర్ పెండ్రు రమ, బిసిసెల్ నాయకులు భండారి ప్రసాద్, అయిలి ప్రసాద్ తదితరులు అభినదించారు. ఈ సందర్భగా శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ముస్కుల సురేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.

# వెల్ధి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ




**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బియబాని మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ జీవన్‌రెడ్డి, సూపర్వైజర్ ఎండి జుబేర్, అన్నపూర్ణ, పిహెచ్ఎన్ మణెమ్మ, ఎండి ఇజాజ్, శ్రీలత, సుజాత, స్వప్న, భాగ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టబొమ్మ దగ్ధం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినందుకుగాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలునినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పనపల్లి శేఖర్, పొడ్డ బాబు,నీరజ, ఎలుకపల్లి పౌల్, శ్రావణ్, సాగర్, నారాయణ, మోహన్, రాములు, హరీష్ పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**సైదాపూర్, ప్రభాతవార్త:** సైదాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంరద్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణలో ఉన్న పరిస్థితులను, ప్రస్తుత పరిస్థితులను ప్రజలు గమనించాలని కోరారు. అలాగే హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ దత్తత గ్రామమైన ఎలాబోతారం గ్రామంలో అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మేనమామ వేముగంటి భాస్కర్‌రావు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎలాబోతారం గ్రామ శాఖ అధ్యక్షులు కొయ్యడ రాజేందర్, నాయకులు ముకుందరెడ్డి, మారబోయిన శ్రీనివాస్, పోడేటి ఎల్లయ్య, నమిండ్ల అశోక్, మిడిదొడ్డి సుధాకర్, మహిళ నాయకురాలు రావుల కవిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మలేరియా దినోత్సవ ర్యాలీ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది అంజయ్య, రమాదేవి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# 2 వేల మందితో భారత రాష్ట్ర సమితి వేములవాడ నియోజకవర్గ ప్రతినిధుల సభ

**- అకాల వర్షాల వల్ల పంట నష్టానికి ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌ఏ అండగా నిలవాలని ఏకగ్రీవ అత్యవసర తీర్మానం**

**- 20 రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టిన 40 మంది బిఆర్ఎస్ పార్టీ నేతలు, అన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించిన సభ**

**- ఒకే నెలలో 25 వేల మంది కార్యకర్తలు, నాయకులతో నియోజకవర్గంలో 7 ఆత్మీయ సమ్మేళనాలు, నేడు ప్రతినిధుల సభ**

**- ఉమ్మడి జిల్లాలోనే ఆత్మీయ సమ్మేళనాలలో వేములవాడ అగ్రస్థానం**



**వేములవాడ, ప్రభాతవార్త :** 2 వేల మందితో భారత రాష్ట్ర సమితి వేములవాడ నియోజకవర్గ ప్రతినిధుల సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ భవిష్యత్తులో రాష్ట్ర సమితి ప్రాధాన్యతపై వక్తల ప్రసంగం చేసిన అనంతరం అన్ని రంగాలపై తీర్మాణాలను ఆమోదం తెలిపిన తర్వాత అత్యవసర తీర్మాణంగా పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని తీర్మానించుకున్నామని, గత నెల 27న మనం సిరిసిల్లలో సన్నాహక సభ ప్రారంభమై ఈరోజు 25వ తారీకు వరకు 7 మండలాల్లో 25 వేల మంది మన సభలో పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ నాకుడు వచ్చినప్పుడు గుడి ముందు బహిరంగ సభ పెట్టుకుంటే రాని మంది మనం అర్బన్ మండలంలో గుట్ట పక్కన సమావేశం పెట్టుకుంటే అంతకంటే గొప్పగా మన సమావేశంలో పాల్గొన్నారంటే మన బలం మన బలగం అర్థమవుతుందన్నారు. కేటిఆర్ నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ కంచుకోటగా ఉందని, ఒక నిర్దిష్ట ప్రణాళిక నియత్తతో, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ బవసరాజు సారయ్య మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మన బిఆర్ఎస్ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉన్నారని, ఆత్మీయ సమ్మేళనాలలో అశేషమైన స్పందన ఉందని అసత్య ప్రచారాలను మనమందరం కలిసి తిప్పికొట్టాలన్నారు. ఇట్టి ప్రతినిధుల సభలో పంట నష్టంపై అత్యవసర తీర్మానాలు, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం-రైతు సంక్షేమం, సామాజిక భద్రత, మహిళా శ్రేయస్సు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, బీసీ సంక్షేమం, దళిత సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, విద్యా-ఉద్యోగం, విద్యుత్-మోటార్లకు మీటర్లు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ, ఉపాధిహామీకి ఉరి, ధరల పెరుగుదల, తెలంగాణపై వివక్ష, విభజన హామీలు కేంద్ర వివక్షలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, పై తీర్మానాలను ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జిలా ్ల వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సెస్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఫ్యాక్స్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రైతుబంధు సమితి జిల్లా మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# గాలివాన బీభత్సం..

**- రాళ్ల వానతో భయాందోళనలో స్థానికులు**

**- నష్టపోయిన వరి పంటలు - అదుకోవాలని బాధిత రైతుల వేడుకోలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. మంగళవారం మండల కేంద్రంతో పాటు శివంగాళపల్లి, మరిమడ్ల గ్రామాల్లో రాళ్ల వాన కురిసింది. దీంతో మరో కొద్ది రోజుల్లో రైతులకు వరి పంట చేతికందుతుందనే ఆశతో ఉన్న వారికి రాళ్ల వాన వారి ఆశలకు గండికొట్టింది. సాయంత్రం వేళ కురిసిన రాళ్ల వానతో వరి పంట ధాన్యం గింజలు పూర్తిగా నేల రాలిపోయాయి. పెట్టుబడులు పెట్టి పంట కోత సమయంలో కురిసిన రాళ్ల వానలతో పూర్తిగా వరి పంటలు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా కురిసిన రాళ్ల వానతో కూడా స్థానికులు బిక్కు బిక్కుమంటూ ఇండ్లలో నుంచి బయటకు రాలేదు. ఇప్పటికైనా నష్టపోయిన బాధిత రైతులను అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







# రామప్పకు యునెస్కో గుర్తింపు

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తన ఛాంబర్‌లో హైదరాబాద్ లోని ఇండియన్ ఇని స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన అసోసియేట్ ప్రొఫెసర్ మోహన్ రాఘవన్ మరియు వారి బృందంచే మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో ముఖ్యంగా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందక ముందు పొందిన తర్వాత అక్కడ ఉన్న లోకల్ కమ్యూనిటీస్ యూత్ ఎంప్లాయ్‌మెంట్ ఏ విధంగా ఉండేది, వారసత్వ సంపద గుర్తింపు పొందిన తర్వాత ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు రావడంతో పాటు బిజినెస్ పరంగా అభివృద్ధి చెంతుందని, ఆ తర్వాత ఏ విధమైన ఉపాధి అవకాశాలు లోకల్ పీపుల్ కి ఉంటది, అలాగే టూరిస్ట్ గైడ్స్‌కు క్రాఫ్ట్ మెన్స్‌కి ప్లస్ వరంగల్ లో ఉన్న ట్రావెలింగ్ టూర్ ఆపరేటర్స్‌కి హోటల్ బిజినెస్ కి ఏ విధమై న డెవలప్‌మెంట్ ఉంటుందో అనే అంశంపై రీసెర్చ్ చేయవలసిందిగా కోరారు. అదే విధంగా లోకల్ యూత్‌కి రామప ్పలో చిన్న చిన్న హ్యాండీక్రాఫ్ట్స్ కుటీర పరిశ్రమ లాంటివి ఏర్పాటు చేసుకునేందుకు ఏ విధమైన అవకాశాలు ఉంటాయో స్టడీ చేయుటకు ఈ బృందాన్ని వెంటనే రామప్పను సందర్శించవలసిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కౌశిక్ గ్రోత్రి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టూరిజం గైడ్ శ్రీనివాస్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డా. కుసుమ సూర్య కిరణ్ పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అభినవ్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆలెం అప్పయ్య పాల్గొన్నారు. మండలంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. జిల్లా వైద్య అధికారి అప్పయ్య మాట్లాడుతూ .. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. అలాగే పరిసరాలలో మురుగు నీటిని నిల్వ ఉంచరాదని అన్నారు. మండలంలోని ప్రజలు జ్వరం వస్తే కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే వెంటనే సంపాదించాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్మాణం చేస్తున్న డాక్టర్స్ క్వాటర్స్ భవనంను పరిశీలించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించారు. అలాగే మండల కేంద్రంలోని సబ్ సెంటర్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది సకాలంలో హాజరవుతూ కన్నాయిగూడెం మండల ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్, హెచ్ఈ తిరుపతి, సీహెచ్‌వో దూర్గారావు, భాస్కర్, సంపత్, హెల్త్ అసిస్టెంట్ ఓం.ప్రకాష్‌భాస్కర్, లక్ష్మణ్, గంగాధర్, కంటి వెలుగు నోడల్ అధికారి పవన్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా స్కీంను ప్రచారం చెయ్యాలి

## మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 25:**

మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలోని పీ.హెచ్.సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ చేసి మహిళలు ఆరోగ్య పరీక్షల పై అవగామన కల్పించాలని ఆరోగ్య మహిళా స్కీంలో రోగుల సంఖ్య తగ్గిన విఫయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఆరోగ్య మహిళా స్కీంపై అవగాహన కల్పించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఈ స్కీంలో మహిళలకు 8 రకాల రోగాలకు సంబంధించి ఉచిత పరీక్షలు, నిర్వహించి మందులను అందించ నున్నారనీ ప్రతి మంగళవారం ఆరోగ్యం మహిరళ పరీక్షలు చేస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హుచ్.ఓ సాంబశివరావు, డిప్యూటీ డి.ఎం.హుచ్.ఓ యాకూబ్‌పాషా, ఎంపీడీవో తూర్పాటి సునీత, డా.శోధారాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల అధ్యక్షురాలు మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 25:**

మండల కేంద్రంలో స్థానిక జెడ్పిప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎంపీపీ మేకల స్వప్న ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నయనం ప్రధానం మానవ శరీరంలో కంటిచూపు అనేది ప్రధాన మైనదని ఎప్పటికప్పుడు కళ్ళను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలలో వైఎస్ ఎంపీపీ తంగడ నగేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేఘు, వైద్య అధికారి డా.హైమద్, డా.జూనైథ్, డా.రమేష్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.